News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక
Website
cknewstv.in

సంపుటి : 04 | సంచిక :307 | ఖమ్మం | గురువారం డిసెంబర్ 18, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# తెలంగాణలో కొత్త సర్పంచుల ప్రమాణస్వీకార తేదీ మార్పు




- ఈ నెల 20న ప్రమాణం చేస్తారని తొలుత ప్రకటన
- ముహూర్తం బాలేదంటూ కొత్త సర్పంచ్ ల వినతి
- ఈ నెల 22వ తేదీకి మారుస్తూ ప్రభుత్వం ఆదేశాలు

హైదరాబాద్: తెలంగాణలో కొత్తగా ఎన్నికైన సర్పంచుల ప్రమాణ స్వీకార తేదీలో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. 2025, డిసెంబర్ 20కి బదులు 22వ తేదీన కొత్త సర్పంచుల ప్రమాణస్వీకార కార్యక్రమం జరగనుంది. డిసెంబర్ 20న ముహూర్తాలు బాగోలేవంటూ ప్రజా ప్రతినిధుల నుంచి పెద్ద ఎత్తున వినతుల రావడంతో ఈ మేరకు పంచాయతీ రాజ్ శాఖ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన పంచాయతీ పాలకవర్గాలు కొలువు దీరేందుకు 2025, డిసెంబర్ 20న ప్రభుత్వం మొదట ముహూర్తం ఖరారు చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీల తొలి సమావేశం నిర్వహించడంతో పాటు నూతన సర్పంచులు, వార్డు సభ్యులతో

వివరాలు 2లో..



## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కాంగ్రెస్

### స్పీకర్ తీర్పుపై కేటీఆర్ విమర్శలు

అసెంబ్లీ సాక్షిగా కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని నిలువునా ఖూనీ చేసిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై బుధవారం స్పీకర్ ఇచ్చిన

వివరాలు 2లో..



## అమెరికాలోకి నో ఎంట్రీ

**ట్రావెల్ బ్యాన్ మరింత కఠినం - లిస్టులో కొత్త దేశాలు!**

అమెరికాలో నివసించే విదేశీయులు, పర్యాటకులకు ట్రంప్ ప్రభుత్వం భారీ షాక్ ఇచ్చింది. జాతీయ భద్రతను మరింత కఠినతరం చేసే చర్యల్లో భాగంగా 'ట్రావెల్ బ్యాన్' లిస్టులోని దేశాల జాబితాను భారీగా విస్తరిస్తున్నట్లు మంగళవారం ప్రకటించింది. థాంక్స్ గివింగ్ సెలవుల

వివరాలు 2లో..

## మూడు దేశాల పర్యటన...

### చివరగా ఒమన్ చేరుకున్న ప్రధాని మోదీ




- మస్కట్ విమానాశ్రయంలో ప్రధానికి సైనిక వందనంతో స్వాగతం
- ఒమన్ సుల్తాన్‌తో వాణిజ్యం, రక్షణ, ఇంధన రంగాలపై చర్చలు
- భారత్-ఒమన్ దౌత్య సంబంధాలకు 70 ఏళ్లు పూర్తి
- ఇథియోపియా పర్యటన ముగించుకుని ఒమన్‌కు వచ్చిన ప్రధాని

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన మూడు దేశాల పర్యటనలో చివరి అంకానికి చేరుకున్నారు. పర్యటనలో భాగంగా బుధవారం ఆయన ఒమన్ రాజధాని మస్కట్‌లో అడుగుపెట్టారు. మస్కట్ విమానాశ్రయంలో ఒమన్ ఉప ప్రధాని (రక్షణ వ్యవహారాలు) సయ్యద్ షిహాబ్ బిన్ తారిఖ్ అల్ సయీద్ ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రధాని మోదీకి సైనిక వందనంతో గౌరవ స్వాగతం లభించింది. భారత్, ఒమన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసే లక్ష్యంతో ఈ పర్యటన సాగుతోంది. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ పర్యటనకు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడింది.

వివరాలు 2లో..

## హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



- ప్రత్యేక విమానంలో హకీంపేటకు చేరుకున్న రాష్ట్రపతి
- స్వాగతం పలికిన గవర్నర్, మంత్రులు
- ఈ నెల 22 వరకు హైదరాబాద్‌లో ఉండనున్న రాష్ట్రపతి

వివరాలు 2లో..

## బొగ్గు గనుల వేలంతో రాష్ట్రాలకు రూ.43 వేల కోట్ల ఆదాయం



కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బొగ్గుగనుల వేలం విధానం ద్వారా ఇప్పటివరకు 136 గనులను విజయవంతంగా వేలం వేసినట్లు కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి చెప్పారు. దీనిద్వారా రాష్ట్రాలకు రూ.43,330 కోట్ల ఆదాయం వచ్చిందని, 4 లక్షలమందికి పైగా

వివరాలు 2లో..

## మూడో దశలోనూ సత్తా చాటిన కాంగ్రెస్

- పంచాయతీ ఎన్నికల మూడో విడతలోనూ పైచేయి
- మొత్తంగా 56% సర్పంచి స్థానాలు కైవసం.. 30 జిల్లాల్లో ఆధిక్యం
- రెండో స్థానంలో భారాస
- భాజపాకు 688 సీట్లు
- తుది విడతలో 85.77% పోలింగ్
- మూడు విడతలు కలిపి 85.30 శాతం



రాష్ట్రంలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది. మొదటి, రెండో విడతల్లో సుమారు 56 శాతం స్థానాలను గెలిచిన పార్టీ మూడో విడతలోనూ అదే ఆధిక్యాన్ని కొనసాగించింది. బుధవారం మొత్తం 4,159 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవాలతో కలిపి(రాత్రి 12.30 గంటల వరకు) కాంగ్రెస్ మద్దతుదారులు 2,286 స్థానాలను గెలిచారు. భారాస 1,142, భాజపా 242, ఇతరులు 479 స్థానాల్లో విజయం సాధించారు. వీరిలో సీపీఐ మద్దతుదారులు 24 చోట్ల, సీపీఎం వారు 7 చోట్ల గెలిచారు. సిద్దిపేట మినహా మిగిలిన 30 జిల్లాల్లోనూ కాంగ్రెస్ పార్టీ ఆధిక్యం సాధించింది. 31 జిల్లాల్లోని 12,733 పంచాయతీ సర్పంచి పదవులకు మూడు విడతల్లో ఎన్నికలు జరిగాయి. ఇందులో 7,010 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. 3,502 స్థానాల్లో భారాస గెలుపొందింది. భాజపా 688 స్థానాలు పొందగా... ఇతరులు 1,505 స్థానాల్లో గెలిచారు. నల్గొండ, ఖమ్మం, భద్రాద్రి, హనుమకొండ, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నాగర్‌కర్నూల్, నిజామాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, కామారెడ్డి, యాదాద్రి జిల్లాల్లో కాంగ్రెస్ ఎక్కువ ఆధిక్యాలను పొందింది. అంతకు ముందు ఉదయం నుంచి ఓటర్లు తమ హక్కు వినియోగించుకున్నారు. మూడో విడతలో 85.77 శాతం పోలింగ్ నమోదైంది

వివరాలు 2లో..



# ఔను.. వాళ్లు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే!

### పార్టీ మారినట్లు ఆధారాలు లేవు

- ఐదుగురు శాసనసభ్యులపై అనర్హత పిటిషన్ల కొట్టివేత
- సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ తీర్పు
- భారాస ఎమ్మెల్యేల ఫిర్యాదును తోసిపుచ్చిన స్పీకర్
- త్వరలో మిగిలిన వారిపై నిర్ణయం!

వివరాలు 2లో..

### స్పీకర్ తీర్పుపై హైకోర్టుకు.. ఐదుగురు ఎమ్మెల్యేలకు క్లీన్ చీట్‌పై బీఆర్ఎస్

హైదరాబాద్: ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను కొట్టివేసి.. ఐదుగురు ఎమ్మెల్యేలకు తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ క్లీన్ చీట్ ఇవ్వడంపై బీఆర్ఎస్ మండిపడింది. స్పీకర్ తీర్పుపై హైకోర్టుకు వెళతామని BRS ఎమ్మెల్యేలు చెప్పారు. తీర్పు కాపీ ఇవ్వమని అడిగినా స్పీకర్ నుంచి సమాధానం



## ఆదాయం కంటే ఆరోగ్యమే ముఖ్యం

### ఢిల్లీ బోర్డర్లలో 'టోల్ ప్లాజాలు' క్లోజ్ చేయాలని సుప్రీం సూచన



ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకూ దిగజారుతున్న వేళ.. సుప్రీంకోర్టు బుధవారం అత్యంత కీలకమైన వ్యాఖ్యలు చేసింది. కాలుష్య నియంత్రణే లక్ష్యంగా ఢిల్లీ సరిహద్దుల్లో టోల్ వసూళ్లను నిలిపివేయాలని అత్యున్నత న్యాయస్థానం సూచించింది. చీఫ్ జస్టిస్ సూర్య కాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ప్రజల ఆరోగ్యం కంటే ఆదాయం

వివరాలు 2లో..

## అది మీ కుటుంబం ఆస్తి కాదు, నెహ్రూ లేఖలు వెనక్కివ్వండి

### సోనియా గాంధీకి కేంద్రం సూచన



- నెహ్రూ లేఖలు, కార్టూన్లు సోనియా వ్యక్తిగత ఆస్తులు కావన్న గజేంద్రసింగ్ షెకావత్
- 2008లో సోనియా గాంధీ ఆ లేఖలను తీసుకున్నారన్న కేంద్రం
- నెహ్రూ లేఖలు, కార్టూన్లు ఎందుకు తిరిగివ్వడం లేదని సోనియాకు ప్రశ్న

వివరాలు 2లో..

# వాళ్లు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలే..

ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ కీలక నిర్ణయం తీసుకున్నారు. తమ పార్టీకి చెందిన పది మంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారని, వారిపై అనర్హత వేటు వేయాలని భారాస ఎమ్మెల్యేలు దాఖలుచేసిన పిటిషన్లపై విచారణ చేపట్టిన ఆయన.. తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, టి.ప్రకాశ్‌గౌడ్, అరెకపూడి గాంధీలకు సంబంధించిన అనర్హత పిటిషన్లను కొట్టివేశారు. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ నిబంధనల ప్రకారం దాఖలైన పార్టీ ఫిరాయింపు కేసుల్లో బుధవారం ఆయన తీర్పు వెలువరించారు. మరో ముగ్గురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలె యాదయ్య, సంజయ్‌కుమార్‌లకు సంబంధించిన అనర్హత పిటిషన్లపై తీర్పును ఒకట్రెండు రోజుల్లో వెల్లడించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. అయితే నోటీసులు ఇచ్చిన తర్వాత నెలల సమయం తీసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి తాజాగా స్పీకర్‌కు తన సమాధానాన్ని ఇచ్చారు. దీంతో నోటీసులు స్వీకరించిన వారిలో ఎమ్మెల్యే దానం నాగేందర్ ఒక్కరే సమాధానం ఇవ్వనట్లుగా తెలుస్తోంది. శాసనసభ ఆవరణలోని స్పీకర్ కార్యాలయంలో బుధవారం గడ్డం ప్రసాద్‌కుమార్ తీర్పు వెలువరించగా.. ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద సహా ఇరు పక్షాల న్యాయవాదులు హాజరయ్యారు. ఈ మేరకు తెలంగాణ శాసనసభ కార్యదర్శి ఆర్‌వీ నరసింహాచార్యులు ఒక ప్రకటన విడుదల చేశారు. “ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, టి.ప్రకాశ్‌గౌడ్, అరెకపూడి గాంధీలపై దాఖలైన అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. ఫిర్యాదులు, రికార్డుల్లో ఉన్న ఆధారాల పరిశీలన, అలాగే సంబంధిత అన్ని పక్షాలకు సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా పూర్తి వాదనలు వినే అవకాశం కల్పించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. పదో షెడ్యూల్‌లోని పేరా 6 ప్రకారం.. ట్రిబ్యునల్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తూ.. తెలంగాణ శాసనసభ(పార్టీ మార్పు కారణంగా అనర్హత) నియమాలు–1986 ఆధారంగా స్పీకర్ ఈ తీర్పు వెల్లడించారు. తీర్పు పూర్తి ప్రతులను అసెంబ్లీ అధికారిక వెబ్‌సైట్‌లో త్వరలో అప్‌లోడ్ చేస్తాం” అని అసెంబ్లీ కార్యదర్శి వివరించారు.

**ఇదీ నేపథ్యం...**

తమ పార్టీకి చెందిన 10 మంది శాసనసభ్యులు.. బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి(గద్వాల), ఎం.సంజయ్(జగిత్యాల), గూడెం మహిపాల్‌రెడ్డి(పటాన్‌చెరు), పోచారం శ్రీనివాస్‌రెడ్డి(బాన్సువాడ), కాలె యాదయ్య(చేవెళ్ల), తెల్లం వెంకట్రావు(భద్రాచలం) అరెకపూడి గాంధీ(శేరిలింగంపల్లి), ప్రకాశ్‌గౌడ్(రాజేంద్రనగర్), కడియం శ్రీహరి(స్టేషన్‌ఘన్‌పూర్), దానం నాగేందర్(ఖైరతాబాద్)లు.. కాంగ్రెస్ పార్టీలో చేరారని, ఫిరాయింపు నిరోధక చట్టం కింద వారిని అనర్హులుగా ప్రకటించాలని స్పీకర్‌కు భారాస ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, జగదీశ్‌రెడ్డి, చింత ప్రభాకర్, కేపీ వివేకానంద, పాడి కౌశిక్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారంటూ.. భారాస పార్టీ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. విచారించిన సుప్రీంకోర్టు.. పార్టీ ఫిరాయింపు ఫిర్యాదులపై నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్‌కు ఒకసారి 3 నెలలు, తర్వాత మరో 4 వారాల గడువు ఇచ్చింది. ఈనెల 19వ తేదీతో రెండోవిడత గడువు తీరనుంది. ఈ నేపథ్యంలో న్యాయనిపుణులు, అడ్వొకేట్ జనరల్‌తో చర్చించిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్.. ఆ 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీచేశారు. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు తమ వివరణలను సభాపతికి సమర్పించారు. తాము పార్టీ మారలేదని, భారాస ఎమ్మెల్యేలుగానే కొనసాగుతున్నామని వారు తమ వివరణల్లో పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి పనుల్లో భాగంగా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశామని, ఈ సందర్భంగా సీఎం తమను సత్కరించారని.. అంతే తప్ప తాము పార్టీ కండువా కప్పుకోలేదని వారు అఫిడవిట్ దాఖలు చేశారు. మరోవైపు ఫిర్యాదు చేసిన భారాస ఎమ్మెల్యేలు కూడా.. ఆ ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారంటూ ఆధారాలను స్పీకర్‌కు సమర్పించారు. రెండు దశల్లో 8 మంది ఎమ్మెల్యేలపై వచ్చిన ఫిరాయింపు ఫిర్యాదులను విచారించిన సభాపతి తీర్పు వెల్లడించారు.

**తిరస్కరించిన పిటిషన్ల వివరాలు ఇవీ..**

కేపీ వివేకానంద వర్సెస్ తెల్లం వెంకట్రావు
పల్లా రాజేశ్వర్‌రెడ్డి వర్సెస్ బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
కల్వకుంట్ల సంజయ్ వర్సెస్ టి.ప్రకాశ్‌గౌడ్
చింత ప్రభాకర్ వర్సెస్ గూడెం మహిపాల్‌రెడ్డి
కల్వకుంట్ల సంజయ్ వర్సెస్ అరెకపూడి గాంధీ

**నేను భారాస సభ్యుడినే: కడియం**

తాను ఇప్పటికీ భారాస సభ్యుడిగా కొనసాగుతున్నానని, కాంగ్రెస్ పార్టీలో చేరలేదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. భారాస తరఫున గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరారని కడియంపై భారాస ఎమ్మెల్యే కేపీ వివేకానంద గతంలో స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై వివరణ ఇవ్వాలని సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ కార్యాలయం నుంచి లేఖ వెళ్లగా.. తాజాగా కడియం తన వివరణను లిఖితపూర్వకంగా సభాపతికి అందజేశారు. “నాపై అనర్హత వేటు వేయాలంటూ భారాస చేసిన ఫిర్యాదు నిరాధారమైనది. నేను ఇప్పటికీ ఆ పార్టీ సభ్యుడిగానే కొనసాగుతున్నా. ప్రసార మాధ్యమాల్లో నాపై వచ్చిన అవాస్తవ ప్రచారాన్ని పరిగణనలోకి తీసుకొని ఆరోపణలు చేశారు. ప్రతి నెలా నా వేతనం నుంచి రూ.5వేల చొప్పున భారాస శాసనసభా పక్షం.. ఖర్చుల కోసం స్వీకరిస్తోంది. ఫిరాయింపు నిరోధక చట్టం నిబంధనలను నేను ఉల్లంఘించలేదు” అని కడియం పేర్కొన్నారు. స్పందించిన అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులు బుధవారం ఎమ్మెల్యే వివేకానంద నుంచి వివరణ కోరుతూ లేఖ రాశారు. ఈనెల 19లోగా అఫిడవిట్ రూపంలో సమాధానం, ఆధారాలను సమర్పించాలని కోరారు. కడియం ఇచ్చిన సమాధానంపై భారాస న్యాయ విభాగం సమీక్షిస్తోంది. గడువులోగా పూర్తి ఆధారాలతో అఫిడవిట్ సమర్పించనున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కాంగ్రెస్

- మొదటి పేజి తరువాయి

తీర్పుపై కేటీఆర్ ఒక ప్రకటనలో స్పందించారు. “దేశ అత్యున్నత న్యాయస్థానాలపైనే కాదు.. చివరికి రాజ్యాంగంపై కూడా రాహుల్‌గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం గౌరవం లేదని మరోసారి తేలిపోయింది. కేవలం చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకుని తిరిగితే సరిపోదు. రాజీవ్‌గాంధీ తెచ్చిన ఫిరాయింపుల నిరోధక చట్టాన్నే గౌరవించలేని నాయకుడిగా రాహుల్‌గాంధీ చరిత్రలో మిగిలిపోతారు. అభివృద్ధి కోసం పార్టీ మారినట్టు సాక్షాత్తూ ఫిరాయింపు ఎమ్మెల్యేలే అనేకసార్లు బాహాటంగా ప్రకటించినా.. వారిని కాపాడటం రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ పార్టీ రెండు నాల్కల ధోరణికి నిదర్శనం. రేవంత్‌రెడ్డి రెండేళ్ల పాలనా వైఫల్యాలపై పంచాయతీ ఎన్నికల వేళ పల్లెపల్లెనా ప్రజావ్యతిరేకత వెల్లువెత్తుతోంది. ఆ భయంతోనే కాంగ్రెస్ పార్టీ ఉప ఎన్నికలకు జంకుతోంది. అందుకే ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తోంది. దేశంలోనే అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు చెప్పిన తీర్పుల స్ఫూర్తిని పట్టించుకోకుండా.. కేవలం ఇక్కడి కాంగ్రెస్ పార్టీ ఒత్తిడికి తలొగ్గి స్పీకర్ నిర్ణయం తీసుకోవడం ఆశ్చర్యకరం. స్పీకర్ తీర్పును భారాస పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది” అని కేటీఆర్ పేర్కొన్నారు.

# మూడో దశలోనూ సత్తా చాటిన కాంగ్రెస్

- మొదటి పేజి తరువాయి

. రెండోవిడత కంటేట ఇది 0.9 శాతం తక్కువ. మూడు విడతల్లో కలిపి 85.30 శాతం ఓట్లు పోలయ్యాయి. మూడో విడతలోనూ యాదాద్రి భువనగిరి జిల్లాలోనే పోలింగ్ అత్యధికంగా 92.56 శాతం నమోదైంది. ఇక్కడ మహిళలు (92.33) శాతం కంటే పురుషులు (92.79 శాతం) ఎక్కువగా ఓటేశారు. నిజామాబాద్‌లో అత్యల్పంగా 76.45 శాతం పోలింగ్ నమోదైంది. మూడో విడతలో మొత్తం ఓటర్లు 50,56,334 మందికి గాను 43,37,024 (85.77 శాతం) ఓట్లు పోలయ్యాయి. వారిలో మహిళా ఓటర్లే అధికం. మొత్తం 25,77,683 మహిళా ఓటర్లలో 85.96 శాతం అంటే 22,15,683 మంది పోలింగ్‌లో పాల్గొన్నారు. పురుష ఓటర్లు 24,78,519 మంది కాగా 21,21,269 (85.59 శాతం) ఓట్లు పోలయ్యాయి. 142 ఇతరుల్లో 72 (50.70 శాతం)మంది ఓట్లు వేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్కడక్కడ చెదురుమదురు ఘటనలు మినహా అన్నిచోట్ల ఓటింగ్ ప్రశాంతంగా సాగింది. నిర్మల్ జిల్లా ముథోల్‌లో 10,232 మంది ఓటర్లు ఉన్నారు. మధ్యాహ్నం ఒంటి గంటలోపు 500 మంది వరకు ఓటర్లు వివిధ వార్డుల్లో వరుసలో ఉన్నారు. ఇక్కడ మధ్యాహ్నం 2.30 గంటలకు పోలింగ్ ముగిసింది. మూడో విడత పోలింగ్ సరళిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డిలు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినిలు వెబ్‌కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. ఎన్నికలను సజావుగా నిర్వహించారని జిల్లా కలెక్టర్లు, అధికారులు, పోలింగ్ సిబ్బందిని సీఎస్ అభినందించారు. పోలీసులు విస్తృత బందోబస్తు నిర్వహించారని డీజీపీ తెలిపారు. గత నెల 25 నుంచి మొదలైన ఎన్నికల ప్రక్రియ బుధవారంతో ముగిసింది.

**ప్రమాణ స్వీకారం 22న**

నూతనంగా గెలిచిన సర్పంచుల పదవీ ప్రమాణస్వీకారం ఈ నెల 22కి వాయిదా వేస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులిచ్చింది. 20న ముహూర్తం సరిగా లేదని కొత్త సర్పంచులు, వార్డు సభ్యులు కోరడంతో ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.

**సామగ్రి లేకున్నా..సాయం మా విధి**

నల్గొండ జిల్లా చందంపేట మండలం పోలేపల్లి పోలింగ్ కేంద్రంలో చక్రాల కుర్చీలు లేక ఓ వృద్ధురాలిని ప్లాస్టిక్ కుర్చీలో మోసుకొస్తున్న పోలీసులు

**‘ఇంటెన్సివ్’ ఎలక్షన్ కోసం..**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట్ గ్రామ సర్పంచిగా బక్కతట్ల బుచ్చమ్మ కోడలు రాధిక బరిలో నిలిచారు. మూడురోజుల కిందట బుచ్చమ్మకు గుండెపోటు రావడంతో ఆపరేషన్ చేయించుకుని ప్రస్తుతం ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చికిత్స పొందుతున్నారు. అయినా బుధవారం కోడలి కోసం అంబులెన్సులో పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటేశారు. ఆమెను పరామర్శించేందుకు స్థానిక మహిళలు అంబులెన్సు చుట్టూ చేరారు. ఈ ఎన్నికల్లో రాధిక విజయం సాధించారు.

## అది మీ కుటుంబం ఆస్తి కాదు, నెహ్రూ లేఖలు వెనక్కివ్వండి: సోనియా గాంధీకి కేంద్రం సూచన

భారత తొలి ప్రధాని నెహ్రూకు సంబంధించిన లేఖలు, కార్టూన్లు సోనియా గాంధీ వ్యక్తిగత ఆస్తులు కావని, అవి దేశ ఆస్తి కాబట్టి వాటిని తిరిగి అప్పగించాలని కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ డిమాండ్ చేశారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా అధికార, ప్రతిపక్షాల మధ్య వివిధ అంశాలపై వాడి వేడిగా చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో జవహర్ లాల్ నెహ్రూ లేఖలకు సంబంధించి బుధవారం బీజేపీ, కాంగ్రెస్ ఎంపీల మధ్య వాగ్యుద్ధం జరిగింది. నెహ్రూ లేఖలు తిరిగి ఇచ్చేయాలని, అవి గాంధీ కుటుంబం ఆస్తులు కావని సాంస్కృతిక శాఖ సోనియా గాంధీకి స్పష్టం చేసింది.

అంతకుముందు, నెహ్రూకు సంబంధించిన లేఖలు ఎక్కడున్నాయని, వాటి ఆచూకీ లేకుండా చేసినందుకు ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ ఎంపీలు డిమాండ్ చేశారు.కాంగ్రెస్ నేతల డిమాండ్‌పై కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ స్పందించారు. ప్రైమ్ మినిస్టర్ మ్యూజియం, లైబ్రరీ నుంచి నెహ్రూ లేఖలు అదృశ్యం కాలేదని స్పష్టం చేశారు. 2008 ఆగస్ట్ 29వ తేదీతో కూడిన ఉత్తరంలో సోనియా గాంధీ ప్రతినిధి ఎంవీ రాజన్ నెహ్రూకు సంబంధించిన వ్యక్తిగత ఉత్తరాలను, నోట్స్‌ను ఆమె తిరిగి తీసుకునేందుకు అనుమతించాలని కోరారని తెలిపారు. ఈ లేఖ ఆధారంగా నెహ్రూ వ్యక్తిగత పత్రికల్లో ముద్రితమైన 51 కార్టూన్లను 2008లో సోనియా గాంధీకి అప్పగించారని అర్థమవుతోందని తెలిపారు. సోనియా కార్యాలయం నుంచి వాటిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు పీఎంఎంఎల్ ప్రయత్నిస్తోంది. ఈ విషయమై

ఈ సంవత్సరం రెండుసార్లు సోనియా గాంధీకి లేఖలు రాశామని అన్నారు. ఆ లేఖలు అదశ్యం కాలేదని, అవి ఎవరి దగ్గర ఉన్నాయో తమకు తెలుసని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఆ లేఖలను అప్పగించాలని ఆయన సోనియాకు విజ్ఞప్తి చేశారు.నెహ్రూ లేఖలు, కార్టూన్లను ఎందుకు తిరిగివ్వడం లేదో దేశ ప్రజలకు చెప్పాలని సోనియా గాంధీని కేంద్ర మంత్రి ‘ఎక్స్’ వేదికగా ప్రశ్నించారు. వాటిని మీ వద్ద ఎందుకు అట్టిపెట్టుకున్నారని, అందులో ఉన్న రహస్యాలేమిటని ప్రశ్నించారు. ఎంతో ముఖ్యమైన చారిత్రక డాక్యుమెంట్లు ఇంకా ప్రజలకు ఎందుకు అందుబాటులో లేకుండా పోయాయని అన్నారు. అవి మీ కుటుంబ వ్యక్తిగత పత్రికలు కాదని తేల్చిచెప్పారు.

## స్పీకర్ తీర్పుపై హైకోర్టుకు.. ఐదుగురు ఎమ్మెల్యేలకు క్లీన్ చీట్‌పై బీఆర్ఎస్

లేదని బీఆర్ఎస్ అసంతృప్తి వ్యక్తం చేసింది. Legislative%లా ప్రకారం కాపీ ఇవ్వాలనే నిబంధన ఉందని.. అయినా ఈ తీర్పుకు సంబంధించిన కాపీ తమకు ఇవ్వలేదని అనర్హత వేటు వేయాలని పిటిషన్ దాఖలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చెప్పారు.కేవలం ఒక పారాగ్రాఫ్ మాత్రమే తమకు ఇచ్చారని.. తెలంగాణ శాసనసభ ఎమ్మెల్యేలుగా కొనసాగుతారని స్పీకర్ తమకు ఇచ్చిన కాపీలో ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వివరించారు. Order కాపీ చదివి వినిపించే నిబంధనలు ఉంటాయని, వాటిని పట్టించుకోలేదని బీఆర్ఎస్ అసంతృప్తి వ్యక్తం చేసింది. స్పీకర్ తీర్పుపై హైకోర్టుకు వెళతామని, న్యాయ పోరాటం చేస్తామని బీఆర్ఎస్ చెప్పుకొచ్చింది.ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొన్న ఐదుగురు ఎమ్మెల్యే లను విచారించిన అనంతరం.. అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టేసిన సంగతి తెలిసిందే. ఐదుగురు ఎమ్మెల్యేలపై ఆరోపణలను స్పీకర్ తోసిపుచ్చారు. పార్టీ ఫిరాయించినట్టు ఆధారాలు లేవని స్పీకర్ చెప్పారు.స్పీకర్ నిర్ణయంతో.. ఎమ్మెల్యేలు అరెకపూడి గాంధీ, తెల్లం వెంకట్రావు, కృష్ణమోహన్, ప్రకాష్‌గౌడ్, గూడెం మహిపాల్‌కు ఊరట లభించింది. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ ఫిరాయించారనేది బీఆర్ఎస్ ప్రధాన ఆరోపణ. వారిపై అనర్హత వేటు వేయాలన్నది బీఆర్ఎస్ డిమాండ్.

## హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాలం విడిది కోసం హైదరాబాద్ చేరుకున్నారు. ఆమె ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌లోని హకీంపేట ఎయిర్‌ఫోర్స్ శిక్షణ కేంద్రానికి చేరుకున్నారు. రాష్ట్రపతికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క స్వాగతం పలికారు.ఆమె డిసెంబర్ 22 వరకు హైదరాబాద్‌లో ఉంటారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్‌లో పలుచోట్ల ట్రాఫిక్ నిబంధనలు వర్తిస్తాయి. రాష్ట్రపతి నిలయంలోనే ఆమె విశ్రాంతి తీసుకుంటారు. 19న రామోజీ ఫిల్మ్ సిటీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు హాజరవుతారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలలో పాల్గొంటారు. 21న రాష్ట్రపతి నిలయంలో నిర్వహించే పౌరుల భేటీ, ఎట్ హోమ్‌లో పాల్గొంటారు. 22న సాయంత్రం ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరుతారు.

## బొగ్గు గనుల వేలంతో రాష్ట్రాలకు రూ.43 వేల కోట్ల ఆదాయం

- మొదటి పేజి తరువాయి

ఉపాధి అవకాశాలు లభించాయని తెలిపారు. ఆయన బుధవారం ఇక్కడ జరిగిన ‘ఫ్యూచర్ కోల్’ ఇండియా ఛాప్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ‘ప్రధాని మోదీ ఆధ్వర్యంలో బొగ్గు రంగంలో అనేక మార్పులు తీసుకొచ్చాం. దీనివల్ల దేశంలో బొగ్గు ఉత్పత్తి 565 మిలియన్ టన్నుల నుంచి 1 బిలియన్ టన్నులకు చేరింది. తొలిసారిగా దేశంలో బొగ్గు నిల్వలు 50 మిలియన్ టన్నులు దాటాయి. బొగ్గు వాయువీకరణ ద్వారా ఎరువులు, రసాయనాలు, మిథనాల్, హైడ్రోజన్, సింథటిక్ గ్యాస్ వంటివి ఉత్పత్తి చేయొచ్చు. దీనివల్ల దేశీయ పరిశ్రమలు బలోపేతం అవుతాయి. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం రూ.8,500 కోట్లతో ప్రోత్సాహక పథకాన్ని తీసుకొచ్చింది. ఇందులో ప్రైవేటు రంగాన్ని కూడా భాగస్వాముల్ని చేస్తున్నాం. దేశంలో బొగ్గు గనుల మూసివేతనూ శాస్త్రీయంగా చేపడుతున్నాం. 2027 నాటికి 132 గనులను శాస్త్రీయంగా మూసేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇక్కడ మిషన్ గ్రీన్ కింద 2030 నాటికి 74వేల హెక్టార్లలో పచ్చదనాన్ని పెంచాలని లక్ష్యంగా నిర్దేశించాం’ అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

### తెలంగాణలో కొత్త సర్పంచుల ప్రమాణస్వీకార తేదీ మార్పు

- మొదటి పేజి తరువాయి

ప్రమాణ స్వీకారం చేయించాలని నిర్ణయించింది. కానీ డిసెంబర్ 20న ముహుర్తాలు బాగోలేవని.. ప్రమాణ స్వీకార తేదీ మార్చాలంటూ ప్రభుత్వానికి పలువురు ప్రజా ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు డిసెంబర్ 20కి బదులు 22వ తేదీన కొత్త సర్పంచుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించాలని పంచాయతీ రాజ్ శాఖ నిర్ణయించింది. తెలంగాణలో పంచాయతీ ఎన్నికల పోరు ముగిసింది. మొత్తం మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించింది స్టేట్ ఎలక్షన్ కమిషన్. డిసెంబర్ 11న ఫస్ట్ ఫేజ్, డిసెంబర్ 14న సెకండ్ ఫేజ్, డిసెంబర్ 17న థర్డ్ ఫేజ్ పోలింగ్ జరిగింది. అక్కడకక్కడ చెల్లాచెదురు ఘటనలు మినహా మూడు దశల పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎలక్షన్ కమిషన్, పోలీసులు పకడ్బందీగా ఏర్పాట్లు చేసి ఎన్నికలు సజావుగా జరిగేలా కృషి చేశారు.

## మూడు దేశాల పర్యటన... చివరగా ఒమన్ చేరుకున్న ప్రధాని మోదీ

- మొదటి పేజి తరువాయి

పర్యటనలో భాగంగా ఒమన్ సుల్తాన్ హైతామ్ బిన్ తారిఖ్‌తో ప్రధాని మోదీ విస్తృత స్థాయి చర్చలు జరపనున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధన సహకారం, రక్షణ, భద్రత, సాంకేతికత వంటి కీలక అంశాలపై ఇరువురు నేతలు సమీక్షించనున్నారు. 2018 తర్వాత ప్రధాని మోదీ ఒమన్‌లో పర్యటించడం ఇది రెండోసారి. గతేడాది డిసెంబర్‌లో ఒమన్ సుల్తాన్ భారత్‌లో పర్యటించారు. శతాబ్దాల నాటి సముద్ర వాణిజ్యం, ప్రజల మధ్య సంబంధాలతో ఇరు దేశాల బంధం బలపడిందని విదేశాంగ శాఖ కార్యదర్శి అరుణ్ కుమార్ ఛటర్జీ తెలిపారు. ఈ పర్యటనలో ప్రధాని మోదీ ఇరు దేశాల వ్యాపార ప్రముఖులతో సమావేశమవుతారు. అలాగే, ఒమన్‌లో స్థిరపడిన భారత ప్రవాస సంఘంతో కూడా భేటీ కానున్నారు.ఒమన్ పర్యటనకు ముందు ప్రధాని మోదీ ఇథియోపియాలో రెండు రోజుల పాటు పర్యటించారు. ఇథియోపియా ప్రధాని అబే అహ్మద్ అలీ.. స్వయంగా కారు నడుపుతూ మోదీని విమానాశ్రయానికి తీసుకెళ్లి వీడ్కోలు పలకడం విశేషం. ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం ‘గ్రేట్ ఆనర్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా’ను కూడా మోదీ అందుకున్నారు.

## అమెరికాలోకి నో ఎంట్రీ

- మొదటి పేజి తరువాయి

సమయంలో వైట్ హౌస్ సమీపంలో జరిగిన కాల్పుల ఘటన నేపథ్యంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు.నవంబర్ 26న వాషింగ్టన్ సమీపంలో జరిగిన కాల్పుల్లో వెస్ట్ వర్జీనియా నేషనల్ గార్డ్ సభ్యురాలు సారా బెక్ స్ట్రోమ్ (20) మరణించగా, ఆండ్రూ వోల్ఫ్ తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనకు బాధ్యుడైన లకాన్వాల్ అనే ఆఫ్ఘన్ జాతీయుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇతను 2021లో ‘ఆపరేషన్ అల్లీస్ వెల్కమ్’ ద్వారా అమెరికాకు చేరుకున్నాడు. గతంలో ఆఫ్ఘన్ ఆర్మీలో ‘జీరో యూనిట్’లో పని చేసిన అనుభవం ఉన్న ఇతను అమెరికాలో స్థిరపడిన తర్వాత తీవ్ర ఇబ్బందులు పడ్డట్లు తెలుస్తోంది. అయితే వైట్ హౌస్ సమీపంలో దాడి ఘటన అమెరికా వ్యాప్తంగా ఆగ్రహావే శాలకు దారితీయడంతో వలస విధానాలపై ట్రంప్ సర్కార్ ఉక్కుపాదం మోపింది.

**నిషేధిత దేశాల జాబితా ఇదే..**

గతంలో జూన్ నెలలో ఆఫ్ఘనిస్తాన్, మయన్మార్, ఇరాన్, లిబియా, సోమాలియా సహా 12 దేశాలపై పూర్తి నిషేధం విధించగా.. మరికొన్ని దేశాలపై పాక్షిక ఆంక్షలు ఉన్న సంగతి తెలిసిందే. అయితే తాజా మార్పులతో ఈ జాబితా మరింత పెరిగింది.

పూర్తి నిషేధం ఎదుర్కొంటున్న కొత్త దేశాలు: బుర్కినా ఫాసో, మాలి, నైజర్, దక్షిణ సూడాన్, సిరియా.పాలస్తీనా అథారిటీ: పాలస్తీనా అథారిటీ జారీ చేసిన పత్రాలతో ప్రయాణించే వారికి కూడా ప్రవేశాన్ని పూర్తిగా నిరాకరించారు.పాక్షిక ఆంక్షలు: అంగోలా, నైజీరియా, సెనెగల్, టాంజానియా, జాంబియా వంటి మరో 15 దేశాలపై కఠినమైన ఎంట్రీపై యూఎస్ నిబంధనలు విధించింది.అమెరికా సరిహద్దులను పటిష్టం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వైట్ హౌస్ స్పష్టం చేసింది. అమెరికాలోకి ప్రవేశించే ప్రతి వ్యక్తిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అనుమానాస్పద బ్యాగ్రౌండ్ ఉన్నవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని అధికారులను ఆదేశించింది. అక్రమ వలసలకు అడ్డుకట్ట వేస్తూ, పౌరుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని అమెరికా యంత్రాంగం పేర్కొంది.

### ఆదాయం కంటే ఆరోగ్యమే ముఖ్యం

- మొదటి పేజి తరువాయి

ముఖ్యం కాదని ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఢిల్లీ చుట్టూ ఉన్న 9 టోల్ ప్లాజాల్లో కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేయడానికి అవకాశాలను పరిశీలించాలని అధికారులను సుప్రీంకోర్టు ఆదేశించింది. వారంలోపు నిర్ణయం తీసుకుని రికార్డులో ఉంచాలని కోర్టు కోరింది. ఢిల్లీ సరిహద్దుల్లో వాహనాల రద్దీని తగ్గించి, కాలుష్యాన్ని అరికట్టేందుకు టోల్ ప్లాజాలను తాత్కాలికంగా మూసివేయాలని కోర్టు ప్రతిపాదించింది. జనవరి 31, 2026 వరకు ఢిల్లీ సరిహద్దుల్లో టోల్ వసూళ్లను నిలిపివేసేలా ఒక ప్రణాళికను రూపొందించాలని కోర్టు భావిస్తోంది. ఆదాయం కంటే ఆరోగ్యం ముఖ్యమని కోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. అంతేకాకుండా ప్రతి ఏటా కాలుష్యం ఎక్కువగా ఉండే అక్టోబర్ 1 నుండి జనవరి 31 వరకు శాశ్వతంగా టోల్ వసూళ్లను నిలిపివేసే అంశాన్ని కూడా పరిశీలించాలని కోర్టు సూచించింది. జాతీయ రహదారులపై ప్రతి 5 లేదా 10 కిలోమీటర్లకు ఒకటి కాకుండా.. కనీసం 50 కిలోమీటర్ల దూరంలో టోల్ ప్లాజాలు ఉండాలని సీజేఐ అభిప్రాయపడ్డారు. దీనివల్ల ట్రాఫిక్ మళ్లింపు సులభమవుతుందని, నగర సివార్లలో రద్దీ తగ్గుతుందని కోర్టు పేర్కొంది.వాయు కాలుష్యం కారణంగా స్కూల్స్ మూసివేయడంపై దాఖలైన పిటిషన్లపై కూడా సుప్రీంకోర్టు స్పందించింది. స్కూల్స్ తెరవాలా లేదా మూసివేయాలా అనేది నిపుణులు, ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయమని.. ఇది న్యాయస్థానాల పరిధిలోకి రాదని కోర్టు తేల్చిచెప్పింది. స్కూల్స్ మూసివేయడం వల్ల పేద విద్యార్థులు మధ్యాహ్న భోజనానికి దూరమవుతున్నారని సీనియర్ న్యాయవాది మేనకా గురుస్వామి ఈ సందర్భంగా కోర్టు దృష్టికి తెచ్చారు. సంపన్న వర్గాలు పాఠశాలలను పూర్తిగా మూసివేయాలని కోరుతుంటే.. మరికొందరు తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు దృష్ట్యా స్కూల్స్ తెరవాలని కోరుతున్నారని, ఇలాంటి సున్నితమైన విషయాల్లో కోర్టు ‘సూపర్ స్పెషలిస్ట్’ లాగా వ్యవహరించలేదని సీజేఐ అన్నారు.

## ఎలక్షన్ల నీమావళిని పరిశీలించిన ఎస్పీ రోహిత్ రాజు

● కౌంటింగ్ సమయంలో పకడ్బందీ గా ఏర్పాటు చేయాలి



**సీకే న్యూస్ ప్రతినిధి బాదావత్ హాథిరా నాయక్ :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం లో పాపకొల్లు గ్రామపంచాయతీ మూడో విడత ఎలక్షన్లు జరుగుతున్న వేళ శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా పాపకొల్లు హై స్కూల్ పోలింగ్ బూత్ నందు ఎలక్షన్ అధికారులను ఓటింగ్ శాతం గురించి శాంతి భద్రతల గురించి అడిగి తెలుసుకున్నారు కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజు పర్యశించారు అనంతరం ఎస్పీ మాట్లాడుతూ కౌంటింగ్ సమయంలో అధికారులు పలు జాగ్రత్తలు పాటించాలని కౌంటింగ్ పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించారు కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తో పాటు కొత్తగూడెం డిఎస్పి ఎస్కే అబ్దుల్ రెహమాన్ జూలూరుపాడు ఎస్సై బాధావత రవి పలువురు సిఐలు విజిలెన్స్ అధికారులు ఇంటెలిజెన్స్ అధికారులు ఉన్నారు

## ఓటరుపై చేయిచేసుకున్న సర్పంచ్ అభ్యర్థి.. ఇరు వర్గాల మధ్య ఘర్షణ



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్) డిసెంబర్ 17,**తెలంగాణ పంచాయతీ ఎన్నికల మూడో దశ పోలింగ్ నేపథ్యంలో పలు చోట్ల ఘర్షణలు చోటుచేసుకున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం బద్దుతండాలో కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గీయుల మధ్య ఘర్షణ జరిగింది. ఓ వ్యక్తి తొలుత గుర్తింపు కార్డు లేకుండా పోలింగ్ కేంద్రానికి వెళ్లాడు. ఓటేసేందుకు అధికారులు నిరాకరించడంతో వెనుదిరిగాడు. ఆ తరువాత గుర్తింపు కార్డుతో మరోసారి అక్కడికి వచ్చాడు. ఈ క్రమంలో గమనించిన కాంగ్రెస్ అభ్యర్థి భూక్యా గంగారావు.. సదరు వ్యక్తి దొంగ ఓటు వేస్తున్నాడని ఆరోపిస్తూ ఆగ్రహానికి గురై అతడిపై చేయిచేసుకున్నాడు. దీంతో ఇరు పార్టీల కార్యకర్తల మధ్య జరిగిన వాగ్వాదం ఘర్షణకు దారి తీసింది. పోలీసులు అక్కడికి చేరుకుని ఇరు వర్గాలను చెదరగొట్టారు. టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై రాజేందర్ ఆధ్వర్యంలో పోలీసు పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.

## పాతపేట స్మశాన వాటిక అభివృద్ధికి గాండ్ల కులస్తులచే సంకల్పం....

● ఈ నెల 28న మరలా సమీక్షా సమావేశం



**పలమనేరు, డిసెంబర్ 17,సి కే న్యూస్ :**పట్టణ మందలి పాతపేట స్మశాన వాటిక అభివృద్ధికి గాండ్ల కులస్తులచే సంకల్పం జరిగింది. స్మశాన వాటిక స్థలంలో గాండ్ల కులస్తులు బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ స్మశాన వాటికను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకొస్తున్నట్లు కులస్తులు ప్రకటించారు.గత మూడు రోజులుగా ఇక్కడి స్థలంలో ఆక్రమించిన పిచ్చిమొక్కలను జెసిబి సాయంతో శుభ్రం చేశామన్నారు.ఈ పాటికే తమ కులస్తులు స్మశాన%శీ%లో జరుగనున్న పలు అభివృద్ధి పనులకు విరాళములు ప్రకటించారన్నారు.సమావేశంలో ఉన్నపళంగా చిన్న గాండ్ల వీధికి చెందిన బియ్యం వ్యాపారి ఆర్.కె. రవి రూ.25,000 ప్రకటించి కుల పెద్దలు చంద్రకు అప్పగించారు టి.కె.షణ్ముఘం ప్రకటిస్తూ... స్మశాన వాటికలో బర్నింగ్ ఛాంబర్ నిర్మాణం,హరిచంద్రుని గుడి నిర్మాణం చేయనున్నట్లు ప్రకటించారు.లావణ్య ట్రాన్స్పోర్ట్ అధినేత శ్రీనాథ్ ఓ రూము నిర్మాణానికి అయ్యే ఖర్చును విరాళం ప్రకటించారు.రిటైర్డ్ హెడ్ మాస్టర్ రత్నవేలు శెట్టి జ్ఞాపకార్థం కుమారుడు తులసీరాం రూ.50,000, ఇలా ప్రకటించిన వారిలో మరో పది మంది వరకు ఉన్నారు.ఈ కార్యక్రమంలో గాండ్ల కుల పెద్దలు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్ర అనే బాలకృష్ణ, రిటైర్డ్ తాశిల్దార్ అమరేంద్రబాబు,టి.కె.షణ్ముఘం, పట్టణ గాండ్ల సంఘం ప్రతినిధులు ఏ.ఆర్.కుమార్,ఆర్బీసీ కుట్టి, వ్యాపారవేత్త బాబు,మునిసిపల్ కౌన్సిలర్ కోదండరామయ్య,రామప్ప,జె.సి.రవి,శరవణన్, మురుగేష్,సుబ్రమణ్యం శెట్టి,యువజన సంఘం ప్రతినిధులు కె.వి.శ్రీనాథ్,మండి పళణి,మూర్తి, కేశవులు,ఉదయ్,రాజేష్ తదితరులతో పాటు పెద్ద ఎత్తున గాండ్ల కులస్తులు పాల్గొన్నారు. ఇక్కడి అభివృద్ధి పనులపై చర్చించే సమావేశాన్ని స్మశానంలోనే ఈ నెల 28న ఆదివారం మరలా జరుపనున్నట్లు కులస్తులు తెలిపారు.

# చుక్కలబోడు సర్పంచ్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ గెలుపు...

**చుక్కలబోడు సర్పంచ్ ఎన్నికల్లో కోరం కనకయ్య, భూక్యా దళ్ సింగ్ నాయక్ ల మధ్య రగడ.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 17,**టేకులపల్లి మండలంలోని 36 గ్రామ పంచాయతీ లలో చుక్కలబోడు గ్రామ పంచాయతీ ఒకటి. గతంలో ఈ గ్రామ పంచాయతీ నుంచి ప్రస్తుత బీ ఆర్ ఎస్ నాయకులు భూక్యా దళ్ సింగ్ నాయక్ సతీమణి భూక్యా గంగా బాయ్ ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నికయ్యారు. అయితే, ఈసారి జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో భూక్యా గంగా బాయ్‌కు టికెట్ ఇవ్వడానికి ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య నిరాకరించారు. ఆయన తన అనుచరుడిగా ఉన్న భూక్యా సర్దార్‌ను బరిలోకి దింపారు. దింతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో భూక్యా దళ్ సింగ్ నాయక్ బీ ఆర్ ఎస్ లో చేరగా తన వర్గం నుంచి బానోత్ రామను బీ ఆర్ ఎస్ అభ్యర్థిగా రంగంలోకి దింపారు. ఇక్కడి నుంచి చుక్కలబోడు గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తి స్థాయి రాజకీయ వార్‌గా మారాయి. భూక్యా సర్దార్, బానోత్ రామల గెలుపుకోసం శాసనసభ్యులు కోరం కనకయ్య, బీఆర్ఎస్ నేత భూక్యా దళ్ సింగ్ నాయక్‌లు నువ్వా నేనా అన్నట్లు తీవ్ర ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఓటరు కీలకంగా మారడంతో ప్రచారం ఉద్ధృతంగా సాగింది.

ఈ పరిస్థితుల్లో భూక్యా దళ్ సింగ్ నాయక్ తన రాజకీయ చతురతను ఉపయోగించి, కోరం కనకయ్య వర్గం వ్యూహాలను తిప్పికొట్టి, చివరకు చుక్కలబోడు గ్రామ పంచాయతీలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ రామ విజయం సాధించేలా కీలక పాత్ర పోషించారు.

ఈ ఎన్నికలు కేవలం సర్పంచ్ పదవికే పరిమితం కాకుండా, ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య, భూక్యా దళ్ సింగ్ నాయక్‌ల మధ్య జరిగిన రాజకీయ వార్‌గా మారిందని మండల ప్రజలు విస్తృతంగా చర్చించుకోవడం విశేషం.

## విద్యార్థులకు రావలసిన 8500 కోట్ల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 17.** వలిగొండలో ధర్నా

పల్లగొర్ల మోదీరాందేవ్

వలిగొండ: విద్యార్థులకు రావాల్సిన 8500 కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలని వలిగొండ హై స్కూల్ నుండి చౌరస్తా వరకు ర్యాలీగా వచ్చి ధర్నా నిర్వహించారు

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ %పీ% ఆర్. కృష్ణన్న, %డీఏ% సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ర్యాగ అరుణ్

గార్ల ఆదేశం అనుసారం బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జినుకల కృష్ణ, డీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్ల నరేందర్, బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం యాదవ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి చల్ల మనీల్ పాల్గొన్నారు

వారు మాట్లాడుతూ

రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న 8500 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించాలని రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2,50, లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుంది ఈ ప్రభుత్వం, విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి ఇంజనీరింగ్ ఎంబీఏ ఎంసీఏ చదువుకునే ప్రతి విద్యార్థికి పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలి సంక్షేమ హాస్టల్లకు సొంతభవనాలు నిర్మించాలి అప్పై చేసుకున్న ప్రతి ఒక్కరికి ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇవ్వాలి మెస్ చార్జీలు పెంచాలి విద్యార్థులకు ఇస్తా అన్న ఐదు లక్షల భరోసా కార్డు ఇవ్వాలి విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు లేవు గాని ఫోర్త్ సిటీకి మూసి ప్రాజెక్టులకు లక్షల కోట్లు ఎక్కడివి ప్రభుత్వం దగ్గర మెస్సి ఫుట్బాల్ మిస్ వరల్డ్ కు కోట్ల రూపాయలు ఉంటాయి గాని విద్యార్థులకు ఇస్తానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవా , 100రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలు ఏరుకుంటుంది ప్రభుత్వం 100 రోజుల్లో రాజీవ్ గాంధీ ఇంద్రగాంధీ విగ్రహాలు తప్ప రాష్ట్ర ప్రజల బ్రతుకులు ఏమి మారలేదు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి ఈ ప్రభుత్వాన్ని నిరుద్యోగులు జబ్బకు సంచేసుకొని ఊరూరు తిరిగి అధికారంలో తీసుకొస్తే ఈ ప్రభుత్వం నిరుద్యోగులను నిలువున ముంచుతుంది %యూ%నుండి %ఎ+%కి పేర్లు మార్పుకు2700 కోట్లు ఖర్చుపెట్టిన ఈ గొప్ప ప్రభుత్వానికి స్కైవర్లకు ఫ్లైఓవర్లకు మిషన్ భగీరథ మిషన్ కాకతీయలకు లక్షల కోట్లు ఉంటాయి కానీ విద్యార్థులకు ఇస్తానందుకు డబ్బులు లేవని చేతులు దులుపుకుంటుంది ప్రభుత్వం సంక్షేమ హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది ఆర్ కృష్ణన్న కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను ఈ ప్రభుత్వం తుంగలోకి దొరుకుతుంది రాజకీయంగా ఆర్థికంగా విద్యా పరంగా ఎస్సీ ఎస్టీ బీసీలు ఎదవకుండా కుట్ర చేస్తున్నారు ప్రభుత్వం నాయకులు ఇక ఊరుకునే ప్రసక్తే లేదు ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి జనాభా తమాషా ప్రకారం గా ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి లేనియెడల పెద్ద ఎత్తున %పీ% ఆర్ కృష్ణన్ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు బస్సులు దానాలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జిలకల కృష్ణ, డీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్ల నరేందర్, ఎడ్ల మహాలింగం యాదవ్, చల్ల మనీల్,బోళ్ల ఐలయ్య, ఉదయ్, మచ్చేందర్, చింటూ, మచ్చేస్, శ్రీలత, శ్రీలక్ష్మి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## కాంపెల్లి కనకేష్ పటేల్ ను కలిసిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు..

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 17,**పాల్వంచ మండలంలో రెండవ విడత డిసెంబర్ 14వ తేదీన జరిగిన పంచాయతీ ఎన్నికలలో పాల్వంచ మండలంలోని సత్యనారాయణపురం గ్రామ పంచాయతీలో గెలుపొందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ జర్పుల సంధ్య, ఉప సర్పంచ్ వేముల నరేష్, వార్డు మెంబర్లు పసల దుర్గ, పసల భాస్కర్, అన్నం మంజుల బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ ను మర్యాద పూర్వకంగా కలిసి ఎన్నికలలో వారి గెలుపుకు క ృషి చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారితో కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ ఈ పంచాయతీ ఎన్నికలలో సత్యనారాయణపురం గ్రామ పంచాయతీలో సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు ముగ్గురు వార్డు మెంబర్లు బిఆర్ఎస్ పార్టీ తరపున గెలిచి బిఆర్ఎస్ పార్టీ ఉనికిని చాటారని, భవిష్యత్తులో జరగబోయే ప్రతి ఎన్నికలలో ఈ గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఎక్కువ శాతం ఓట్లు వచ్చేలా క ృషి చేయాలని, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు అందరూ గ్రామ అభివ ృద్ధికి కలిసి కట్టుగా క ృషి చేయాలని, గ్రామంలోని సమస్యలను ఏ పార్టీకి చెందిన వారు తెలియజేసిన వాటి పరిష్కారానికి శక్తి వంచన లేకుండా క ృషి చేయాలని, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, గెలిచిన వారందరికీ శు భాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జర్పుల సంధ్య, ఉప సర్పంచ్ వేముల నరేష్ లు మాట్లాడుతూ తాము గెలవడానికి బిఆర్ఎస్ పార్టీ పూర్తి సహాయ సహకారాలు అందించిందని, పార్టీ సహాయ సహకారాల వల్లనే తాము సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్ పదవులను కైవసం చేసుకున్నామని, తాము ఎల్లప్పుడూ బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతూ తమ గ్రామ పంచాయతీలోని పలు సమస్యలను రాజకీయాలకు అతీతంగా పరిష్కరిస్తామని, తమ గెలుపుకు సహకరించిన మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ బాధ్యులు వనమా వెంకటేశ్వరరావు కి, వనమా రాఘవేంద్రరావుకి, పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ కి హ ృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నం ప్రభాకర్, వేముల ఐలయ్య, తోటలోహి సాయి, సత్యనారాయణపురం గ్రామస్తులు పాల్గొన్నారు.



## గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి- సిపిఐ



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబరు 17.**వలిగొండ మండలంలోని నర్సాపురం గ్రామ శాఖ స్థానిక సంస్థ ల ఎన్నికల సమీక్ష సమావేశం ఈరోజు ఓర్సు స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి పాల్గొని మాట్లాడుతూ నర్సాపురం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా చివరగా బిఆర్ఎస్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించి గెలుపుకు కృషి చేసింది. ఈ గ్రామంలో అనేకమైన సమస్యలు ఉన్నందున వాటిని పరిష్కరించాలని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కావటి మంజుల ఉప్పలయ్య వారి దృష్టికి పలు సమస్యలను భీమలింగం కాల్వ ద్వారా సాగునీరు అందించేందుకు కృషి చేయాలి , బలహీన వర్గాల గృహాల సర్టిఫికెట్లు పంపిణీ చేసి సమస్యలు పరిష్కరించాలని కోరారు... సమావేశ అనంతరం నూతనంగా ఎన్నికైన కావటి మంజుల ఉప్పలయ్య గార్లను అభినందించారు ఈ కార్యక్రమంలో ఎల్లంకి మహేష్, మారోజు నరసింహాచారి, వడ్డేపల్లి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందజేసిన పులిపలుపుల రాములు గౌడ్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 17.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మొగిలిపాక గ్రామానికి చెందిన సయ్యద్ సైదులు గారు అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకుని వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు%ఆ్రూ% ఫౌండేషన్ అధినేత పులిపలుపుల రాములు గౌడ్ వారి కుటుంబానికి గ్రామ యువకుల ద్వారా 5000 ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లిబజరంగ్ యూత్ సభ్యులు స్నేహ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని అభివృద్ధి చేసే అదృష్టం కలిపించిన నర్సాపురం గ్రామ ప్రజలకు రుణపడి ఉంటా

సర్పంచ్ కావటి మంజుల ఉప్పలయ్య



**సి.కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** నర్సాపురం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసిన కావటి మంజుల ఉప్పలయ్య సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలుపొంద రు.వారు మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేసే అవకాశం కలిపించారు.ప్రజాసేవ నా లక్ష్యం గ్రామాన్ని అన్నిరంగాలలో ముందుకు తీసుకెళ్తా నా గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన కార్యకర్తలు ఓట్లు వేసిన గ్రామ ప్రజలకు ధన్యవాదములు తెలిపారు.

# మొక్కజొన్న పంటలను పరిశీలించిన మధిర వ్యవసాయ

● సంచాలకులు స్వర్ణ విజయ్ చంద్ర.




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**బుధవారంసహాయ వ్యవసాయ సంచాలకులు మధిర స్వర్ణ విజయ్ చంద్ర చింతకాని మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించడం జరిగింది ఇందులో భాగంగా లచ్చగూడెం గ్రామంలో మొక్కజొన్న పంటలను పరిశీలించడం జరిగింది.

యాసంగిలో మొక్కజొన్న సాగుకు ముఖ్యసూచనలు ఇవ్వడం జరిగింది అందులో భాగంగా మొక్కజొన్నను యాసంగిలో సాగుచేసినప్పుడు ఎరువులను కూడా సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, ఎకరానికి 96 కిలోల నత్రజని 32 కిలోల భాస్వరం మరియు 32 కిలోల పొటాషియంనిచ్చే ఎరువులను వేసుకోవాలి అని సూచించారు. అలాగే మొక్కజొన్న లో కత్తెర పురుగు యాజమాన్యం గురించి వివరించారు.

ుకత్తెర పురుగు ఉధృతిని తగ్గించుకొనుటకు విత్తనం మొలకెత్తక ముందు ఎకరానికి 5 లింగాకర్షక బుట్టలు పెట్టి, పురుగు యొక్క ఉధృతిని తెలుసుకొని తగిన చర్యలు చేపట్టాలి అని సూచించారు. మొక్కజొన్నలో సిఫారసు చేసిన ఎరువులను సరియైన మోతాదులో వేసుకోవాలి. ఎకరానికి 80-96 కిలోల నత్రజని, 32 కిలోల భాస్వరం, 32 కిలోల పోటాష్ వేసుకోవాలి. తద్వారా మొక్కజొన్న ఏపుగా పెరిగి కత్తెర పురుగు ఉధృతిని తగ్గించుకోవచ్చు. పైరులో 45 రోజుల వరకు కలుపు లేకుండా ఎప్పటికప్పుడు కలుపు నివారణ చర్యలు చేపట్టాలి.

పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నచో, ఎదిగిన లార్వాల నివారణకు క్లోరాంట్రానిలిప్రోల్ 0.4 మి.లీ. లేదా స్పైనటోరమ్ 0.5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. లేదా లింగాకర్షక బుట్టల ద్వారా పురుగుల ఉధృతిని గమనించి, ఉధృతి 5-10% ఉంటే, బ్యాసిల్లాస్ తూరింజెనిసిస్ 2 గ్రా. లీటరు నీటికి లేదా మెటారైజియం ఎనైసోప్లియ లేదా బెవెరియా బ్యాసియానా 5 గ్రా. లీటరు నీటికి కలిపి సాయంకాలం వేళలో పిచికారీ చేయాలి.సస్యరక్షణ చర్యలు చేపట్టాలి అని సూచించారు. పైన చెప్పిన మందులనే అవసరాన్ని బట్టి మార్చి మార్చి పిచికారీ చేసి ఒకటి రెండవ దశ లద్దె పురుగులను నివారించుకోవచ్చు అని సూచించారు.

పంట కాలంలో రెండు లేక మూడు సార్లు మాత్రమే క్రిమిసంహారక మందులను వాడాలి అని సూచించారు

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోములపల్లి మానస వ్యవసాయ విస్తరణ అధికారి తేజ మరియు రైతులు పాల్గొనడం జరిగింది

## కొత్తగూడెం ఏరియా వెల్ బేబీ షో కార్యక్రమం...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 17,** సింగరేణి దినోత్సవ వేడుకలు-2025లో బాగంగా ఉద్యోగుల పిల్లలకు వెల్ బేబీ షో కార్యక్రమము (గురువారం ఉదయం.09.00 లకు రుద్రంపూర్ డిస్పెంసరి నందు కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో నిర్వహించుకోబడుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి మధురవాణి హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పత్రికా ప్రకటనలో భాగంగా తెలియజేశారు ఈ కార్యక్రమములో పాల్గొనుటకు ఆసక్తి గల పిల్లలు ఉన్న ఉద్యోగులు వారి వివరములు, పిల్లల జన్మదిన ద్రువీకరణ పత్రము, టీకా నమోదు సమాచారముతో 18 గురువారం ఉదయం.09.00 లకు రుద్రంపూర్ డిస్పెంసరికి తీసుకొని రావాలని వెల్ బేబీ షో కార్యక్రమములో గెలుపొందిన వారికి ఈ క్రింద తెలిపిన కేటగిరీలలో బహుమతులు తేదీ.23 డిసెంబర్ నాడు ప్రగతివనం, రుద్రంపూర్ నందు నిర్వహించుకొనే సింగరేణి దినోత్సవము వేడుకలలో బహుకరించడం జరుగుతుందని.1. బేబీ కింగ్ 2. బేబీ క్వీన్ 3. ప్రిన్స్ - 1 ,4. ప్రిన్స్ - 2,5. ప్రిన్సెస్ - 1,6. ప్రిన్సెస్ - 2 గా బహుమతులు ఇవ్వడం అవుతుందని ఆసక్తి గల పిల్లలు ఉన్న ఉద్యోగులు ఈ కార్యక్రమాన్నికి హాజరవ్వాలని తెలియజేశారు. అలాగే వెల్ బేబీ షో కార్యక్రమములో పాల్గొనే పిల్లల వయస్సు 1 సం౹౹ల నుండి 5సంవత్సరాల లోపు ఉన్నవారు అర్హులని ఈ సందరరేగా తెలియజేశారు.

## రైలు ఢీ కొని గుర్తుతెలియని వ్యక్తి.మృతి







**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**బుధవారం 17 .12.2025 న 1ఔ1 గంటల ముందు ఒక గుర్తు తెలియని పురుషుడు వయసు అందాజ 50 సంవత్సరములు గల వ్యక్తి ఖమ్మం పందిళ్ళపల్లి రైల్వే స్టేషన్ల మధ్యన %ఎ.అశీ%. 491 / 30 దిగువ లైన్ ట్రాక్ ప్రక్కన చనిపోయి ఉన్నాడు .అతని వద్ద అడ్రస్ కు సంబంధించిన ఎలాంటి ఆధారములు లభించలేదు మృతుని ఎత్తు 5.5, నలుపు చాయ, నలుపు తెలుపు వెంట్రుకలు, మధ్య మధ్యస్థదేహం కలిగి ఉన్నాడు. మృతని శరీరంపై గోధుమ, బూడిద, బ్లూ ,రంగుల నిండు చేతుల షర్టు. బ్లూ మరియు నలుపు రంగు గల గళ్ళ లుంగి ,ఒక్కపొడి రంగు డ్రాయరు, ఆకుపచ్చ పింక్, రంగు ల తువాల ధరించి ఉన్నాడు. మృతుడు ఏదైనా పనికి వెళ్ళుతూ పట్టాలు దాటుతూ ప్రమాదవశాత్తు ఏదో గుర్తుతెలియని రైలు బండి చే ఢీ కొనబడి మరణించినట్లుగా కనబడుచున్నది. మృతదేహమును ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించుటకుగాను అన్నం పౌండేషన్ అధినేత శ్రీ అన్నం శ్రీనివాసరావు కి సమాచారం ఇవ్వగా వారు, వారి సిబ్బందితో వాహనము తీసుకొని ప్రమాద స్థలమునకు వచ్చి శవమును వారి వాహనము ద్వారా ప్రభుత్వాసుపత్రి ఖమ్మం నకు తరలించనైనది. కే. శ్రీనివాసరావు రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.ఖమ్మం ఇట్టి మృతున్ని గుర్తించినచో ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వగలరని మనవి.

87126 58589

9848114202


# కుషాయిగూడ డిపో నుండి ప్రయాణించు సూపర్ లగ్జరీ బస్సులకు పదిహేను శాతం రాయితీ

### ప్రయాణికులకు తెలియజేసిన డిపో మేనేజర్ వేణుగోపాల్



**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుషాగూడ డిపో నందు తెలంగాణ రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ కుషాయిగూడ డిపో ఆధ్వర్యంలోకుషాయిగూడ ప్రాంత ప్రయాణికులకు తెలియజేయునది ఏమనగా కుషాయిగూడ డిపో మేనేజర్ వేణుగోపాల్ బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సూపర్ లగ్జరీ బస్సులు 15% రాయితీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు ఈసీఐఎల్ నుంచి బయలుదేరే సమయం సాయంత్రం 04:45 ఈసీఐఎల్ నుండి తిరుపతి,960/- ప్రతిరోజు ఈసీఐఎల్ నుంచి బయలుదేరా సమయం రాత్రి 07:00ఈసీఐఎల్ నుండి అమలాపురం,880/-ప్రతిరోజు ఈసీఐఎల్ నుంచి బయలుదేరా సమయం ఉదయ%శీ% 8:00 రాత్రి9:20ఈసీఐఎల్ నుండి గుంటూరు, 480/-ప్రతిరోజు ఈసీఐఎల్ నుంచి బయలుదేరా సమయం రాత్రి7:30 ఈసీఐఎల్ నుండికందుకూరు,670/- ఈ బస్సులు ప్రతిరోజు ఈసీఐఎల్ నుండి ప్రతిరోజు బయలుదేరుతాయని తెలిపారు. ఈ ప్రాంతంలో వెళ్లే వారికి 15% తగ్గిస్తున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. ఈ టికెట్ల బుకింగ్ కు ఆన్లైన్లో %ఱ+ూ=జ శీఅశ్రీఱఅవ% లేదా బుకింగ్ కౌంటర్ లో బస్సులో నేరుగా తీసుకునే ప్రయాణించగలరని అవకాశం సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు.

## మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహం స్థాపనకు సింగరేణి బీసీ ఉద్యోగుల సంఘం వినతి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 17,**సింగరేణి బీసీ ఉద్యోగుల సంఘం, మణుగూరు ఆధ్వర్యంలో, పీవీ కాలనీ, మణుగూరులో మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహం స్థాపించేందుకు, మణుగూరు ఏరియా ఎస్ఓ టు జీఎం కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మహాత్మా జ్యోతిబా పూలే సావిత్రిబాయి పూలేతో కలిసి, సమాజ సంస్కరణ, విద్యా వ్యాప్తి, మహిళా సాధికారత మరియు సామాజిక సమానత్వం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానీయుడని ఈ సందరరేగా సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. ఆయన విగ్రహం స్థాపన వలన ఉద్యోగులు, యువత మరియు విద్యార్థులకు ప్రేరణ లభించడంతో పాటు, సమానత్వం, న్యాయం వంటి విలువలు మరింత బలపడతాయని తెలిపారు.ప్రస్తుతం మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహం అందుబాటులో లేకపోవడం వల్ల, ఆయన జయంతి మరియు వర్ధంతి కార్యక్రమాలను ప్రతి సంవత్సరం వేర్వేరు ప్రదేశాల లో నిర్వహించాల్సి వస్తోందని, దీని వల్ల అనేక అసౌకర్యాలు ఎదురవుతున్నాయని సంఘం పేర్కొంది. ఒక నిర్దిష్ట ప్రదేశంలో విగ్రహం స్థాపన జరిగితే, ఈ కార్యక్రమాలను గౌరవప్రదంగా, సక్రమంగా నిర్వహించేందుకు అవకాశం కలుగుతుందని అభిప్రాయపడింది.ఈ సందరరేగా ఎస్ఓ టు జీఎం శ్రీనివాస్ చారి , మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహం ఏర్పాటు విషయాన్ని జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి, అనుమతి వచ్చేలా చూస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సింగరేణి బీసీ ఉద్యోగుల సంఘం కేంద్ర కమిటీ, ప్రాంతీయ కమిటీ సభ్యులు మరియు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.


# ప్రశాంతంగా ఓట్ల పండుగ



- ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లు..
- కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలిస్తున్న రాచకొండ సిపి సుధీర్ బాబు

**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :**మూడో తుదివిడత స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఈరోజు రాచకొండ పరిధిలో మంచాల మండలంలోని అఘపల్లిలో జరుగుతున్న పోలింగ్ సరళిని రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్ పరిశీలించారు.రాచకొండలో భువనగిరి పరిధిలో గుండాల, మోటకొండూరు, చౌటుప్పల్, నారాయణపూర్ మోత్కూర్, అడ్డగూడూరు, కందుకూరు, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, మాడ్గుల్, గ్రీన్ ఫార్మా, మాడ్గుల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలింగ్ స్టేషన్ ల వద్ద ఎన్నికలు నడుస్తున్నాయి. దిన్ని దృష్టిలో ఉంచుకుని ఆంక్షలు విధిస్తున్నట్టు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. ఆయా పోలీస్స్టేషన్ల పరిధిలో 163 బిఎన్ఎస్ (144 సెక్షన్) విధిస్తున్నట్టు వెల్లడించారు. ఓటింగ్ కేంద్రాలకు 200 మీటర్ల దూరంలో నలుగురికి మించి గుమిగూడరాదని స్పష్టం చేశారు.పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు, భద్రతాపరమైన ఏర్పాట్లను సమీక్షించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ.. ఎన్నికలు పూర్తి స్వేచ్ఛాయుతంగా.వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని, పోలింగ్ ఐపోయి ఫలితాలు వచ్చేవరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అధికారులు అప్రతంగా ఉండాలని సూచించారు. ఎలాంటి చిన్న సంఘటన చోటు చేసుకున్నా వెంటనే కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలని సూచించారు.

## తిమ్మాపురం ప్రజలు అవకాశం ఇచ్చారు అభివృద్ధి చేస్తా-సర్పంచ్ కోసన లక్ష్మమ్మ కిష్టయ్య



**సి.కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:**ఆత్మకూరు మండలం తిమ్మాపురం గ్రామంలో స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కోసన లక్ష్మమ్మ కిష్టయ్య నాలుగో సారి కూడా అఖండ విజయం సాధించారు లక్ష్మమ్మ కిష్టయ్య. మాట్లాడుతూ నాలుగోవ సారి కూడా నన్ను గుర్తించి గ్రామానికి సేవ చేసే అదృష్టం కల్పించినందుకు తిమ్మాపురం గ్రామ ప్రజలకు నా శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నాను నిరంతరం ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో నేను గడపగడప తిరుగుతూ ఇల్లు లేని ప్రతి పేద వారికి ఇల్లు ఇప్పిస్తాను గ్రామంలో సిసి రోడ్ల సమస్య డ్రైనేజ్ సమస్య వీధిలైట్లు దేవాలయాలు రేషన్ కార్డులు లేనివారికి రేషన్ కార్డులు ఇప్పిస్తాను పింఛన్లు లేనివారికి పింఛన్లు ఇప్పిస్తాను గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను నా సమస్యగా అనుకోని ముందుండి పని చేస్తా అన్నారు.

# వికలాంగుల కేంద్రంలో డిసిపిఓ తనిఖీ...



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :**చింతకాని మండల కేంద్రంలోని భవిత వికలాంగుల కేంద్రాన్ని జిల్లా బాలల పరిరక్షణ అధికారి విష్ణు చందన బుధవారం సందర్శించారు. పిల్లలకు పింఛన్లు సక్రమంగా అద్బుతున్నాయా? సదరం సర్టిఫికెట్లు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రీ ప్రైమరీ సెంటర్ ను తనిఖీ చేసి చిన్నారులతో ముచ్చటించారు. వికలాంగుల సంక్షేమానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భవిత సెంటర్ ఐ ఈ ఆర్ పి దస్లీ, ఫిజియోథెరపిస్ట్ అమృత వర్షిని, ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్మ యరమల రామకృష్ణ మరియు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు ఏకగ్రీవానికి కృషి చేసిన నేత ఇకలేరు

- రోడ్డు ప్రమాదంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు యడవల్లి రామిరెడ్డి మృతి
- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి పొంగులేటి



**సికె న్యూస్ ప్రతినిధి కూసుమంచి :** ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పాలేరు గ్రామం ఏకగ్రీవం కావడానికి కీలకంగా కృషి చేసిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యడవల్లి రామిరెడ్డి (55) ఇక లేరు. కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన ఆయన బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. నాయకన్గూడెం సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో తీవ్ర గాయాలపాలైన రామిరెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ విషాద వార్తతో పాలేరు గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది.

- మంత్రి పొంగులేటి దిగ్భ్రాంతి

రామిరెడ్డి మృతి పట్ల స్థానిక ఎమ్మెల్యే, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. "నేను ఒక మంచి నాయకుడిని మాత్రమే కాదు.. నాకు ఎంతో ఆత్మీయుడిని కోల్పోయాను. కాంగ్రెస్ పార్టీకి, వ్యక్తిగతంగా నాకు కూడా ఈ మరణం తీరని విషాదాన్ని మిగిల్చింది" అని ఆవేదన వ్యక్తం చేశారు.

- పార్టీ కోసం అహర్నిశల కృషి

కూసుమంచి మండలంలో రామిరెడ్డి కాంగ్రెస్ పార్టీకి వెన్నెముకలా పనిచేశారని మంత్రి గుర్తు చేశారు. ముఖ్యంగా ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పాలేరు గ్రామం ఏకగ్రీవం కావడానికి ఆయన కృషి చేశారని, అలాగే పలు గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థుల విజయానికి తన వంతు పాత్ర పోషించారని తెలిపారు. రామిరెడ్డి మృతితో పాలేరు గ్రామం ఒక నిబద్ధత గల నాయకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి పొంగులేటి ఆకాంక్షించారు.

# ధాన్యం కొన్నా 48 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమా.

● స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు





**నాతవరం (సి కే న్యూస్)**నాతవరం మండల రైతు భరోసా కేంద్రంలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు కళ్ళల్లో ఆనందం చూడాలని ఉందని అన్నారు. ధాన్యం విక్రయించిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ అవుతుందని అన్నారు. దళారులు ప్రమేయం లేకుండా నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఆయన అన్నారు. అలాగే గతంలో పోలిస్తే కింటాకు 69 రూపాయలు అదనంగా మద్దతు ధర పెంచామని అన్నారు. నాతవరం మండలంలో ఎనిమిది కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతును రాజుగా చేయడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అలాగే గతంలో రైతులు మిల్లర్లకు దళారులకు దాన్యం అమ్ముకొని డబ్బుల కోసం నెలలు తరబడి వేచి చూడాల్సిన దుస్థితి ఉండేదని గుర్తు చేశారు. నేడు కూటమి ప్రభుత్వం రైతుల కోసం విప్లమాత్మక మార్పులు తీసుకొచ్చిందని రైతులు ధాన్యం విక్రయించిన కేవలం 48 గంటల్లో వారి ఖాతాల్లోకి డబ్బు జమ చేసేలాగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. నర్సీపట్నం నియోజకవర్గ వ్యాప్తంగా 15 కస్టర్లను ఏర్పాటు చేశామని అత్యధికంగా పంట పండిన నాతవరం మండలం లోనే 8 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు ఎం బి పట్నం. గన్నవరం. వైడిపేట. గునుపూడి. గుమ్మడి కొండ. చెర్లోపాలెం. శృంగవరం. గొలుగొండపేట లో ఏర్పాటు చేశామని అన్నారు. అలాగే రైతులు తమకు నచ్చిన రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించే వెసలబాటు కల్పించామన్నారు. రైతులు నేరుగా వాట్సాప్ నెంబర్ కు(7337359375) ఈ నెంబర్కు స్లాట్ బుకింగ్ చేసుకుని సదుపాయం ఉందన్నారు. నియోజకవర్గం లో 32 వేల ఎకరాల్లో వర్షాలు జరగగా 70 వేల టన్నులు దిగుబడి వస్తుందని అంచనా వేశామన్నారు. నాచవరంలో 15 వేల టన్నులు సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నామని రైతులకు అవసరార్థం మరో 10 వేల టన్నులు కొంటామని భరోసా ఇచ్చారు. గత సంవత్సరం పోలిస్తే కింటాకు 69 రూపాయలు పెంచి ఏ గ్రేడ్ రకానికి2389 రూపాయలు సాధారణ రకానికి2369 మద్దతు ధరను ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన అన్నారు. రవాణాకు ఇబ్బందు లేకుండా నాతవరం మండలానికి 44 ట్రాక్టర్లను సిద్ధం చేశామని అలాగే 60 వేల గోను సంచులను సిద్ధం చేశామని అన్నారు. అలాగే ఎరువులు కొరత రాకుండా 1500 మెట్రిక్ టన్నులు బఫర్ స్టాక్ ఉంచామని అధికారులు రైతులకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే తాండవ రిజర్వాయర్ గేట్లు మరమ్మత్తులు పూర్తి చేయడం వల్ల లేరు వృధా పోకుండా పంటలకు సమృద్ధిగా నీరు అందించని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ. మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ. జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ రాజానవేర సూర్యచంద్ర. టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ. పి ఎస్ సి ఎస్ అధ్యక్షులు ఆపి రెడ్డి మాణిక్యం. గన్నవరం పి ఎస్ సి ఎస్ అధ్యక్షులు సింగంపల్లి సన్యాసిదేముడు. పీకే గూడెం పిఎసిఎస్ అధ్యక్షులు అంకంరెడ్డి నాని బాబు. మాజీ ఎంపీపీ డాక్టర్ నేతల విజయ్ కుమార్. ఏటంశెట్టి సీతారాం. మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెలగా కృష్ణారావు. మాజీ యూత్ అధ్యక్షులు శెట్టి లోవ. బంగారు సూరిబాబు. ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కొండ్రు మరినియ. ఐ టీడీపీ శెట్టి నాని బాబు. ఎర్ర కాశీ విశ్వేశ్వరరావు. పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు ఉద్యోగస్తులు పాల్గొన్నారు

# ఎంఎఫ్‌లు ఇంకా పారదర్శకం

**నిబంధనల్ని సరళతరం చేసిన సెబీ**

**ముంబై, డిసెంబర్ 17: (సి కే న్యూస్)**క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ బుధవారం మ్యూచువల్ ఫండ్ (ఎంఎఫ్) నిబంధనలకు పలు సవరణల్ని చేసింది. వ్యయ నిష్పత్తి విధివిధానాల మార్పులు, బ్రోకరేజీ చార్జీలపై పరిమితుల్ని విధించింది. సెబీ చీఫ్ తుహిన్ కాంత పాండే అధ్యక్షతన జరిగిన బోర్డు సమావేశంలో టోటల్ ఎక్స్‌పెన్స్ రేషియో (టీఈఆర్) నుంచి సెక్యూరిటీ లావాదేవీ పన్ను, స్టాంప్ డ్యూటీ, జీఎస్టీ వంటి చట్టబద్ధ చార్జీలను వేరు చేయాలన్న ప్రతిపాదనకు ఆమోదం లభించింది.అలాగే బేస్ ఎక్స్‌పెన్స్ రేషియో (బీఈఆర్) కాన్సెప్ట్‌ను పరిచయం చేశారు. అటు క్యాపిటల్, ఇటు డెట్ మార్కెట్లలో మదుపరుల భాగస్వామ్యం మరింత పెరిగేలా సెబీ ఈసారి బోర్డు సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నదని ఇండస్ట్రీ విశ్లేషకులు చెప్తున్నారు. ఎంఎఫ్‌లు మరింత పారదర్శకమయ్యాయని అంటున్నారు. ఐపీవో నిబంధనల్ని, డెట్ మార్కెట్‌లో నిధుల సమీకరణనూ సరళతరం చేస్తూ సెబీ చర్యలు చేపట్టింది.

## తెలంగాణ రాష్ట్ర ఐ హెచ్ ఆర్ సి అధ్యక్షునికి చిరు సన్మానం...





**పెబ్బేర్ మండలం డిసెంబర్/ 17 (సి కే న్యూస్)** వనపర్తి జిల్లా పెబ్బేర్ మున్సిపాలిటీ పరిధిలో ఈరోజు తెలంగాణ స్టేట్ ఐహెచ్ఆర్సి అధ్యక్షుడు కుమార్ మహేంద్ర గారు రావడం జరిగింది. వారిని వనపర్తి జిల్లా ఐ హెచ్ ఆర్ సి ప్రెసిడెంట్ తరుణ్,జనరల్ సెక్రెటరీ ఇమ్రాన్ మరియు వసంత గౌడ్, జ్యోతిష్ సభ్యులతో చిరు సన్మానం చేయడం జరిగింది.

## భద్రాచలంలో రోజురోజుకి పెరుగుతున్న రౌడీయిజం....



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 17,**భద్రాచలం చర్ల రోడ్డు వైన్ షాపుల ఎదురుగా మద్యం మత్తులో ఘర్షణ. ఘర్షణలో సజ్జ రవి (పాల్వంచ) అనే వ్యక్తిని మారునాయుధాల తో పొడిచిన యువకులు. ఘర్షణలో తీవ్ర గాయాలు పాలైన సజ్జ రవి. విషయంలోకి వెళితే రాజుపేట బంధువులు ఇంటికి వచ్చాడు. రెండు బైక్ లు స్వల్పంగా ఢీకొన్న సంఘటనలో గొడవ మొదలు. ఇరు వర్గాలు ఘర్షణ, ఘర్షణలో ముగ్గురు నుండి నలుగురికి తలలు పగిలినట్లు తెలుస్తుంది. తీవ్ర గాయాలు పాలైన సజ్జ రవి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతి చెందిన రవి కి ముగ్గురు (3) ఆడపిల్లలు. తండ్రి మృతితో కన్నీరు మున్నీరు అవుతున్న పిల్లలు..... తదుపరి వివరాలు తెలియాల్సి ఉంది

# బ్యాంకుల ద్వారా వ్యవసాయ వ్యవసాయేతర రుణ పరిమితి పెంపు.



● ఇంచార్జి జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజా

**పాడేరు (సి కే న్యూస్)**జిల్లాలో వ్యవసాయ మరియు వ్యవసాయేతర రంగానికి రుణ పరిమితి పెంచాలని ఇంచార్జి జేసి తిరుమణి శ్రీ పూజ అన్నారు.స్దానిక కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో లీడ్ బ్యాంకు ఆద్వర్యంలో బ్యాంకర్లు మరియు ప్రైమరీ సెక్టార్ ( వ్యవసాయ, ఉద్యానవన,పశు సంవర్ధక , ఫిషరీస్,పట్టు పరిశ్రమ,పరిశ్రమల శాఖలు ) అధికారులతో ప్రిలిమినరీ డీసీసీ మీటింగ్ ని

మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ, వ్యవసాయ ఇతర రంగాలతో పాటు ఆర్ ఓ ఎన్ అర్ పట్టా ఉన్న రైతులుకి రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని అదే విధంగా కౌలు రైతులకు పశు సంవర్ధక ఫిషరీస్ పట్టు పరిశ్రమలకు కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని సూచించారు.జిల్లాలో ఉన్న రైతు సంఘాలను ప్రాసెసింగ్ యూనిట్స్ పెంచడానికి రుణ పరిమితి పెంచాలన్నారు. జిల్లాలో వివిధ కోర్సుల్లో జాయిన్ అయిన వారికి విద్యా రుణాలు మంజూరు చేసి వారిని ప్రోత్సహించాలన్నారు. పరిశ్రమల శాఖకు సంబంధించి ముద్ర లోన్స్యారీ మరియు సేవా రంగానికి కేంద్ర ప్రభుత్వ స్కీమ్స్ అయినటువంటి విశ్వకర్మ నందు రుణాల మంజూరు పెంచాలని సూచించారు.డీర్ డి ఏ ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు డిజిటల్ ఎం సీ పీ ద్వారా రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని ఎటువంటి ఇబ్బంది లేదని అన్నారు. జిల్లాలో త్వరలో రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ సెంటర్స్ యూనియన్ బ్యాంకు ఆద్వర్యంలో అరకు లో ప్రారంభం చేస్తునట్లు ఇందులో ప్రతి నెల రెండు దఫాలుగా స్వయం ఉపాధి ద్వారా వ్యాపారం ప్రారంభించడానికి ట్రైనింగ్ ఇస్తూ క్రెడిట్ లింకేజ్ రుణాలు ఇవ్వడం జరుగుతుందని, లీడ్ బ్యాంకు మేనేజర్ తెలియజేశారు. జిల్లాలో కొత్త బ్యాంకు శాఖలను ప్రారంభించి బ్యాంకు సేవలను మారుమూల ప్రాంతాలలో గ్రామాలలో కుడా విస్తృత సేవలు అందించాలని ఇంచార్జి జాయింట్ కలెక్టర్ బ్యాంకు అధికారులని తెలిపారు.ఈ సమావేశంలో ప్రీ డీసీసీ కన్వీనర్ యూనియన్ బ్యాంకు డిప్యూటీ రీజినల్ హెడ్ రాజ , లీడ్ బ్యాంకు మేనేజర్ మాతు నాయుడు బ్యాంకు ఆఫ్ బరోడా యితర బ్యాంకు అధికారులు , పిడి డీఆర్డీఏ మురళి , వ్యవసాయ ఉద్యాన, పశు సంవర్ధక, మత్స్య , పట్టు పరిశ్రమ, పరిశ్రమల శాఖ తదితర శాఖ ల అధికారులు పాల్గొన్నారు

# కోతుల బెడదతో జిల్లాలో రైతుల ఇబ్బందులు.

**సీఎం దృష్టికి తీసుకెళ్లిన కలెక్టర్ విజయ కృష్ణన్.**



**అనకాపల్లి (సి కే న్యూస్)**అల్లూరి జిల్లా నుంచి అనకాపల్లి జిల్లాలోకి వలస వచ్చిన కోతులు వ్యవసాయ పంటలను తీవ్రంగా నాశనం చేస్తున్నాయని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు.బుధవారం ముఖ్యమంత్రి నిర్వహించిన 5 వ కలెక్టర్ల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలోని 12 మండలాల్లో కోతుల బెడద కారణంగా రైతులు భారీ నష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. నిలువ పంటలను కోతులు నాశనం చేయడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.

ఈ అంశాన్ని సీరియస్‌గా పరిగణించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో కలిసి రైతులకు జరుగుతున్న నష్టంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇకపై పంట నష్టం జరగకుండా అటవీ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే ప్రభావవంతమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. రైతులకు మరింత నష్టం వాటిల్లకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని త్వరితగతిన ఉపశమనం కల్పిస్తామని భరోసా ఇచ్చారు.

# అంగన్వాడీ టీచర్లకు సాంసంగ్ ఫోన్లను పంపిణీ.



● స్పీకర్ అయ్యన్నపాత్రుడు.

**నాచవరం (సి కే న్యూస్)**నాతవరం మండల కేంద్రంలో బుధవారం అంగనవాడి సేవలో పారదర్శకత కోసం అంగన్వాడీ టీచర్లకు ఫోన్లను స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగనవాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు బాలింతలు మరియు చిన్నారులకు అందుతున్న సేవలను మరింత పారదర్శకంగా సాంకేతికతను జోడించి అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని స్పీకర అయ్యన్నపాత్రుడు అన్నారు. నాతవరం. గోల్కొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో 176 మంది అంగనవాడి టీచర్లకు సాంసంగ్ ఫైవ్ జి స్మార్ట్ ఫోన్లను విడుదల చేశారు.అంగనవాడి సేవలను పూర్తి ఆన్లైన్ లో కి తీసుకు వస్తున్నట్లు ఆయన తెలిపారు ముఖ్యంగా లబ్ధిదారుల వివరాల నమోదు ఫేస్ రేకగ్నైజేషన్ విధానం ద్వారా మాత్రమే ఆహార పదార్థాలు పంపిణీ జరుగుతుందని ఆరోగ్య పరీక్షలు వివరాలను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయడానికి ఈ ఫైవ్ జి ఫోన్లు ఎంతగానో ఉపయోగపడతాయని వివరించారు. ఈ డేటా రాష్ట్రం కేంద్రం ప్రభుత్వాలు నేరుగా పర్యవేక్షించే అవకాశం ఉంటుందని తద్వారా అవినీతికి తావు లేకుండా అర్హులైన వారికి పౌష్టిక ఆహారం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ

తాండవ చైర్మన్ కారక సత్యనారాయణ. జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజానవీరశూర చంద్ర. టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ. ఐ టి డి పి సెట్టి గోపి. శెట్టి లోవ. మాజీ ఎంపీపీ నేతల విజయ్ కుమార్. అంగనవాడి సిబ్బంది పాల్గొన్నారు.

# సిరుల అన్నం..మిల్లెట్స్ ప్రస్తావన వచ్చినప్పుడు ఎక్స్‌పర్ట్స్ చెప్పే మాటలివె

"సూపర్ ఫుడ్, వండర్ గ్రెయిన్".. మిల్లెట్స్ ప్రస్తావన వచ్చినప్పుడు ఎక్స్‌పర్ట్స్ చెప్పే మాటలివి. "హై కార్బ్, మూడు పూటలా తింటే వెరీ డేంజర్".. ఇవి అన్నం ప్రస్తావన వచ్చినప్పుడు చెప్పే మాటలు. అయినా.. జనాలు అన్నమే ఎందుకు తింటున్నరు అంటే దీనికి చాలా కారణాలు ఉన్నయ్. హరిత విప్లవం నుంచి ప్రభుత్వ విధానాల వరకు అన్ని అన్నానికే ఓటేశాయ్?. ఇప్పుడు 'యూ' టర్న్ తీసుకుని మళ్లీ పాత పద్ధతులే మేలు అంటున్నరు ఎక్స్?పర్ట్స్?. ఒకప్పుడు పేదల ఆకలిని తీర్చిన ఈ చిరు ధాన్యాలు ఇప్పుడు వాళ్లకే దూరమైనయ్?. అందుకే వాటిని మళ్లీ అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని ఐక్యరాజ్య సమితితోపాటు చాలా దేశాలు ప్రయత్నిస్తున్నయ్?. అందులో భాగంగానే అందరూ మధ్యాహ్న భోజనంగా మిల్లెట్స్? తీసుకోవాలని మన ప్రధాని నరేంద్ర మోడీ కూడా చెప్తున్నరు.

పల్లెల్లో పెద్దవాళ్లు "పండుగలు, పబ్బాలకే తెల్లన్నం తినేటోళ్లం. మిగతా రోజుల్లో తైద అంబలి, జొన్న రొట్టెలు, సామల అన్నమే దిక్కు" అని చెప్తుంటారు. తర్వాత ఆ పరిస్థితి నుంచి.. రోజూ అన్నం తిని ఎప్పుడో ఒకసారి మిల్లెట్స్? తినే పరిస్థితికి వచ్చారు. కానీ.. ఇప్పుడు మళ్లీ పాత అలవాట్లే మంచివని, మిల్లెట్స్? తినాలని న్యూట్రిషనిస్ట్?లు చెప్తున్నారు. అంతెందుకు మన ప్రధానితోపాటు ఐక్యరాజ్య సమితి కూడా 'చిరు ధాన్యాలతోనే ఆరోగ్య సిరి' అంటోంది. అసలు మిల్లెట్స్?లో ఏముంది? నిజంగానే వాటిని తినాల్సిన అవసరం ఉందా? అన్నీ తెలిసినా అన్నమే ఎందుకు తింటున్నారు?

### వెయిట్ కంట్రోల్

బరువు తగ్గాలి అనుకునేవాళ్లకు మిల్లెట్స్ బెస్ట్ ఫుడ్. రోజూ ఏదో ఒక రకమైన మిల్లెట్స్ తింటే తక్కువ టైంలోనే ఐడియల్ వెయిట్‌కి వచ్చేస్తారు. మిల్లెట్స్ తినడం వల్ల కొలెస్ట్రాల్ కంట్రోల్‌లో ఉంటుంది.

మిల్లెట్స్‌లో తక్కువ కేలరీలు ఉంటాయి. పైగా గ్లూటెన్ ఉండదు. అందువల్ల బరువు తగ్గడానికి సాయం చేస్తాయి. అంతేకాకుండా మిల్లెట్స్‌లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. దాని వల్ల ఓవర్? ఈటింగ్‌ని తగ్గిస్తుంది. ముఖ్యంగా కొర్రలు, రాగులు, సజ్జలు బరువు తగ్గడానికి బాగా పనిచేస్తాయి.

### సిలియక్ డిసీజ్ రాదు

సిలియక్ డిసీజ్ అనేది ఆటో ఇమ్యూన్ డైజెస్టివ్ డిజార్డర్. గ్లూటెన్ ప్రొటీన్‌ని ఎక్కువగా తీసుకోవడం వల్ల ఇది వచ్చే అవకాశం ఉంటుంది. దీనివల్ల చిన్న పేగులు దెబ్బతింటాయి. పోషకాలు తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతాయి. అలాంటి వాళ్లను గ్లూటెన్ ఫుడ్ తీసుకోవద్దని డాక్టర్స్ చెప్తుంటారు. మిల్లెట్స్‌లో గ్లూటెన్ ఉండదు. అందుకని వాటిని తింటే ఇలాంటి వ్యాధులకు దూరంగా ఉండొచ్చు.

### షుగర్ కంట్రోల్

మిల్లెట్స్‌లో కార్బోహైడ్రేట్లు చాలా తక్కువ. ఫైబర్ ఎక్కువ. అందువల్ల మిల్లెట్స్‌ని హై గ్లైసెమిక్ ఇండెక్స్ ఫుడ్ అని చెప్తుంటారు. వీటిని తీసుకోవడం వల్ల చక్కెర వ్యాధి రాకుండా అడ్డుకోవచ్చు. బాడీలో షుగర్ లెవెల్స్‌ని మిల్లెట్స్ కంట్రోల్‌లో ఉంచుతాయి.

### గుండెకు మంచివి

మిల్లెట్స్‌లో బీటా–గ్లూకాన్‌లు, ఫ్లేవనాయిడ్స్, ఆంథోసైనిడిన్స్, టానిన్‌లు, లిగ్నాన్స్, పోలికోసనాల్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తంలో కొలెస్ట్రాల్ లెవెల్స్‌ని తగ్గించడంలో సాయం చేస్తాయి. కాబట్టి రక్తనాళాలు గడ్డకట్టకుండా ఆరోగ్యంగా ఉంటాయి. దాంతో దాదాపు చాలా రకాల గుండె జబ్బులు రావు. పైగా మిల్లెట్స్ బాడీలో మంచి కొవ్వులను పెంచుతాయి.

### పొట్టకు మేలు

మిల్లెట్స్‌లో ఫైబర్ ఉండటం వల్ల జీర్ణక్రియను ప్రోత్సహించే ఫుడ్‌గా చెప్తుంటారు. ఇవి తింటే మలబద్ధకం, ఉబ్బరం లాంటి కొన్ని జీర్ణ సంబంధ వ్యాధులకు దూరంగా ఉండొచ్చు. పేగు కదలికలు, పనితీరును కూడా మిల్లెట్స్ ఫుడ్ కంట్రోల్ చేస్తుంది.

### కండరాలకు బలం

ఇందులో ఉండే ప్రొటీన్, అమైనో యాసిడ్ లైసిన్ కండరాలు బలంగా అయ్యేందుకు సాయం చేస్తాయి. మజిల్ డిగ్రేడేషన్‌ని తగ్గిస్తుంది. అంతేకాదు.. వీటిలోఉండే ట్రిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ బాడీలో సెరోటోనిన్



లెవెల్స్‌ని పెంచుతుంది. దాంతో ఒత్తిడి తగ్గుతుంది. హాయిగా నిద్రపడుతుంది.

### నెలసరి నొప్పులకు..

ఆడవాళ్లు మిల్లెట్స్ తినడం వల్ల నెలసరి నొప్పుల నుంచి కాస్త ఉపశమనం ఉంటుంది. మిల్లెట్స్‌లో మెగ్నీషియం బాగా ఉంటుంది. వీటిని రెగ్యులర్‌గా తీసుకుంటే నెలసరి నొప్పి తగ్గుతుందని డాక్టర్లు చెప్తుంటారు. మిల్లెట్ ఆహారం గర్భాశయంలో కండరాలు రెస్ట్ తీసుకోవడానికి సాయం చేస్తుంది.

### ఇమ్యూనిటీ

మిల్లెట్స్ బెస్ట్ ఇమ్యూనిటీ బూస్టర్స్. అందుకే కరోనా టైంలో వీటిని తినేవాళ్ల సంఖ్య బాగా పెరిగింది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్స్ చాలా ఎక్కువ. ఇవి రోగనిరోధక శక్తిని బూస్ట్ చేస్తాయి. దీర్ఘకాలికవ్యాధులు వచ్చే అవకాశాలను తగ్గిస్తాయి.

### గర్భిణులకు బెస్ట్ ఫుడ్

గర్భిణులకు మిల్లెట్స్ మంచి ఫుడ్ అని పెద్దవాళ్లు చెప్తుంటారు. ముఖ్యంగా రాగులు ఎక్కువగా తినాలి అంటారు. ఎందుకంటే.. ఇది ఆ టైంలో కావాల్సిన క్యాల్షియం, ఐరన్ లాంటి వాటిని ఎక్కువగా ఇస్తుం ది. షుగర్, బీపీని కంట్రోల్ చేస్తుంది.

### క్యాన్సర్‌కు దూరంగా..

మిల్లెట్స్‌లో ఫైబర్స్, ఫైటోన్యూట్రియెంట్స్ ఉండడం వల్ల వీటికి యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. టాక్సిన్‌కు గురైనప్పుడు దెబ్బతిన్న డీఎన్?ఏని రిపేర్ చేయడానికి ఇవి ఉపయోగపడతాయి. అందువల్ల క్యాన్సర్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి. ఫైటోన్యూట్రియెంట్‌పెద్దపేగు క్యాన్సర్ రాకుండా అడ్డుకట్ట వేస్తుంది. బోలు ఎముకల వ్యాధి, రొమ్ము క్యాన్సర్‌ని దరిచేరనివ్వదు.

### వేల శాంపిల్స్

హైదరాబాద్‌లోని ఇక్రిశాట్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద మిల్లెట్ కలెక్షన్‌ని సేకరించి పెట్టారు. ప్రస్తుతం ఇక్రిశాట్‌లో ప్రపంచవ్యాప్తంగా సేకరించిన కొన్ని వేల యూనిక్ శాంపిల్స్ ఉన్నాయి. ప్రతి దానికి ప్రత్యేకమైన రుచి, టెక్చర్స్, కలర్, న్యూట్రియెంట్ వ్యాల్యూస్ ఉంటాయి. ఇక్రిశాట్ సేకరించిన వాటిలో చాలా రకాలు ఇప్పటికే అంతరించి పోయాయి.

### రీసెర్చ్ మన దగ్గరే

మిల్లెట్స్ మీద పూర్తి స్థాయి పరిశోధనలు చేసే "ఇండియన్‌ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్" (ఐఐఎంఆర్) హైదరాబాద్‌లోనే ఉంది. శ్రీ అన్న పథకంలో భాగంగా దీన్ని సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌గా తీర్చిదిద్దుతామని నిర్మాలాసీతారామన్ ప్రకిటించారు. ఇండియాను మిల్లెట్స్‌కు గ్లోబల్ హబ్‌గా మార్చేందుకు ఈ ఇనిస్టిట్యూట్‌లోనే పరిశోధనలు జరగనున్నాయి. ప్రస్తుతం ఇది ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసీఏఆర్) కింద పనిచేస్తోంది. మిల్లెట్స్ ఉత్పత్తి పెంచడం, కొత్త వంగడాలను తీసుకురావడం లాంటి లక్ష్యాల కోసం ఇక్కడ పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ సంస్థ నుంచి ఇప్పటివరకు 35 కొత్త జొన్న వంగడాలు తీసుకొచ్చారు.

### తక్కువ టైంలో కష్టమే

మిల్లెట్స్? సాగు విస్తీర్ణం పెంచడం, వాటిని వినియోగించడం.. లాంటి మార్పులు తక్కువ టైంలో రావాలంటే చాలా కష్టం. ఎందుకంటే రైతులు ఎన్నో ఏండ్ల నుంచి వరి, గోధుమలనే పండిస్తున్నారు. వాటినే తింటున్నారు. కాబట్టి వీటి వినియోగాన్ని నెమ్మదిగా పెంచాలి అంటున్నారు ఎక్స్‌పర్ట్స్. అందుకోసం ముందుగా పిల్లలకు వీటిని తినడం అలవాటు చేయాలి.

దీనివల్ల పౌష్టికాహారం అందించినట్టు కూడా ఉంటుంది. 2021–22 లెక్కల ప్రకారం ఇండియాలోని 14.89 లక్షల స్కూళ్లలో 26.52 కోట్ల మంది స్టూడెంట్స్ చదువుకుంటున్నారు. వీటితోపాటు మరో 14 లక్షల ప్రి – స్కూల్ అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిని మిల్లెట్స్‌కు మార్కెట్‌గా మార్చుకోవచ్చు. వాటిలో చదువుకునే పిల్లలకు మిల్లెట్స్ ఫుడ్ పెడితే సరిపోతుంది. అంగన్‌వాడీకి వచ్చే ప్రతి చిన్నారికి రోజూ ఒక గ్లాసు పాలు, గుడ్డుతోపాటు ఆయా ప్రాంతాల్లో దొరికే మిల్లెట్స్?తో చేసిన కిచిడీ, దోసెలు, ఎనర్జీ బార్లు చేసి పెడితే చాలు. వాళ్లకు న్యూట్రియెంట్స్ ఫుడ్‌ని అందించినట్టు, మిల్లెట్ సాగు చేసే రైతులను ప్రోత్సహించినట్టు అవుతుంది. దీని ద్వారా రేషన్ బియ్యం, గోధుమల సరఫరాలో కూడా పెద్దగా మార్పులు ఉండవు.

### మిల్లెట్ మ్యాన్

మిల్లెట్స్ తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. కానీ.. రకరకాల కారణాల వల్ల ఆ విషయాన్ని చాలామంది గుర్తించడంలేదు. అంతెందుకు డాక్టర్లు కూడా చెప్పడం లేదు. అందుకే ప్రజలను తట్టిలేపడమే పనిగా పెట్టుకుని పాతికేండ్ల నుంచి మిల్లెట్స్ మీద అవగాహన కల్పిస్తున్నారు ఖాదర్ వలి. అందుకే ఆయన్ని అందరూ 'మిల్లెట్ మ్యాన్' అని పిలుస్తుంటారు. ఖాదర్ చేసిన కృషికి మెచ్చిన గవర్నమెంట్ ఈ మధ్యే 'పద్మశ్రీ'తో గౌరవించింది.

ఖాదర్ వలి ఆంధ్రప్రదేశ్‌లోని కడపలో పుట్టారు. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ నుంచి స్టెరాయిడ్స్‌లో పీహెచ్‌డీ చేశారు. ఆ తర్వాత అమెరికాలో ఉన్న ఒరెగాన్‌లోని బీవర్టన్‌లో పర్యావరణ శాస్త్రంలో మూడు సంవత్సరాల పాటు పోస్ట్ డాక్టోరల్ ఫెలోగా ఉన్నారు. సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో నాలుగేండ్లు సైంటిస్ట్‌గా పనిచేశారు. తర్వాత డ్యూపాంట్ కంపెనీ కోసం అమెరికాలో నాలుగు సంవత్సరాలు పనిచేశారు. అప్పుడే ఆయన అనేక రీసెర్చ్‌లు చేసి మిల్లెట్స్‌లో ఔషధ గుణాలు ఉన్నాయని తెలుసుకున్నారు. ఈ విషయాన్ని అందరికీ చెప్పి, ప్రజల్లో చైతన్యం తీసుకురావాలనే ఉద్దేశంతో అమెరికాలో ఉద్యోగం వదిలేసి 1997లో ఇండియాకు తిరిగొచ్చారు. పాతికేళ్లుగా కొర్రలు, అండుకొర్రలు, సామలు, అరికెలు, ఊదలు ప్రాధాన్యతను ప్రజలకు చెప్తున్నారు. ప్రస్తుతం మైసూరులో స్థిరపడ్డారు.

### మిల్లెట్ విలేజ్

మేఘాలయ రాష్ట్రంలో ఈస్ట్ కాశీ హిల్స్ ప్రాంతంలో నాంగ్‌ట్రా అనే చిన్న గ్రామం ఉంది. ఆ ఊళ్లో దాదాపు 200 మంది ఉంటున్నారు. ప్రపంచం.. ఆహార అవసరాలను ఎలా తీర్చుకోవాలో ఈ గ్రామం చెప్తోంది. వరల్డ్ ఫుడ్ సెక్యూరిటీకి పరిష్కారాలను చూపిస్తోంది. బయటి ప్రపంచం మీద ఆధారపడకుండా వాళ్లకు కావాల్సినవి వాళ్లే పండించుకుంటున్నారు. ఫుడ్, డ్రింక్స్ అన్నీ వాళ్లే ఉత్పత్తి చేసుకుంటారు. ఎన్నో ఏండ్లుగా వాళు మిల్లెట్స్‌నే తింటున్నారు. గోధుమలు, వరితో పోలిస్తే ఇవి ఆ కొండ ప్రాంతంలో బాగా పండుతాయి. ఎలాంటి మందులు అవసరం లేదు. పైగా మిల్లెట్స్‌ని స్టోర్ చేసుకోవడం కూడా ఈజీ. అందుకే కరోనా లాక్‌డౌన్ టైంలో ఫుడ్ సప్లై చెయిన్ కుప్ప కూలినా వీళ్లు హాయిగా బతకగలిగారు. అందరిలా గోధుమలు, బియ్యంపై ఆధారపడితే ఇబ్బందులు ఉండేవి. వాళ్లు పండించుకున్నవే తింటారు. మరుసటి ఏడు విత్తేందుకు కొన్ని దాచుకుంటారు. మిగిలినవి అమ్ముకుంటారు. వాటితోనే రొట్టెలు, సూప్‌లు, బిస్కెట్‌లు తయారుచేసుకుంటారు. 1970ల మొదట్లో దాదాపు అంతరించిపోయిన మిల్లెట్? 'రైషన్'ని కూడా ఇక్కడ పండిస్తున్నారు.

### మిల్లెట్స్ ఫుడ్‌కి డిమాండ్

వరంగల్, వెలుగు: హైదరాబాద్?తో పాటు రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లోని హోటల్స్?లో మిల్లెట్స్? ఫుడ్ సెర్వ్? చేస్తున్నారు. ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ పరిధిలో మిల్లెట్స్ ఫుడ్‌కి డిమాండ్ బాగా పెరుగుతోంది. సిటీలో మిల్లెట్స్ ఫుడ్ హోటల్స్ మూడు ఉన్నాయి. రోజు రోజుకూ ఈ హోటల్స్‌కి రద్దీ పెరుగుతోంది. కొర్రలు, అరికెలు, ఊదలు, జొన్న, మొక్కజొన్న, సామలు వంటి చిరు ధాన్యాలతో పాటు పెసర్లు, శనగల మొలకలతో చేసే టిఫిన్స్ ఇక్కడ ఫేమస్. వాటిలో సామ ఇడ్లీ, సామ దోస, సామ వడ, సామ బీట్ రూట్ దోశ, ఊదల పిండి దోశ, మొలకల దోశలను ఎక్కువమంది ఇష్టపడుతున్నారు. హెల్త్ కోసమే కాకుండా వీటిని రుచి కోసం తినేవాళ్లు కూడా చాలామందే ఉన్నారు. మిల్లెట్స్, తాటి బెల్లం కలిపి తయారు చేసే లడ్డూలు, బిస్కెట్స్‌ని స్నాక్స్‌గా అమ్ముతున్నారు. వరంగల్‌లోని ఒక్కో మిల్లెట్స్ టిఫిన్ సెంటర్‌లో రోజూ 400 వరకు టిఫిన్స్ అమ్ముడుపోతున్నాయి.

### సేంద్రియ పద్ధతుల్లో

వరంగల్‌లో మిల్లెట్స్ ఫుడ్ హోటల్ నడిపే శివకృష్ణ వ్యాపారం గురించి ఇలా చెప్పుకొచ్చారు. "నేను మొదట్లో చిరు ధాన్యాల స్పెషాలిటీ గురించి తెలుసుకున్నా. ఎంబీఏ పూర్తయ్యాక 2015లో ధ్యాన ప్రకృతి హోటల్ పెట్టా. ప్రస్తుతం మా హోటల్‌లో రెగ్యులర్ హోటల్ కంటే ఎక్కువ వ్యాపారం అవుతోంది. ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకునేవాళ్లు, కొత్త రుచులు కావాలని ఫీల్ అయ్యేవాళ్లు ఎక్కువగా వస్తుంటారు. సేంద్రియ పద్ధతుల్లో పండించే మిల్లెట్స్ మాత్రమే ఉపయోగిస్తున్నాం. రోజూ దాదాపు 400 నుంచి 500 టిఫిన్స్? అమ్ముతున్నాం. చిరు ధాన్యాల తిండికి ఒక్కసారి అలవాటు పడితే ఇక రెగ్యులర్? ఫుడ్? జోలికి వెళ్లరు"అన్నాడు శివకృష్ణ.

### హైదరాబాద్‌లో..

హైదరాబాద్‌లో కూడా మిల్లెట్స్ సెర్వ్ చేసే హోటళ్లు చాలానే ఉన్నాయి. వాటిలో ఎమెరాల్డ్ స్వీట్ షాప్ బాగా ఫేమస్. ఇందులో రకారకాల మిల్లెట్స్ టిఫిన్స్, శ్నాక్స్ అందుబాటులో ఉన్నాయి. ఇక్కడ ప్రత్యేకత ఏంటంటే.. వాళ్లు సర్వ్ చేసే ఫుడ్ వండడానికి కావాల్సిన ధాన్యాలు, మిల్లెట్స్‌ని వాళ్లే ఆర్గానిక్‌గా పండిస్తారు. వాటిని కస్టమర్లకు కూడా అమ్ముతున్నారు. వీళ్లు ముఖ్యంగా గోవు ఆధారిత వ్యవసాయం చేస్తున్నారు.

## పసి ఊపిరికి గాలి కాటు



రోజురోజుకీ పెరుగుతున్న వాహనాల పొగనో, పరిశ్రమల నుంచి వెలువడుతున్న కాలుష్యమో.. కారణమేదైనా నానాటికీ గాలి కలుషితమవుతోంది. ఇందుగలదందు లేదని సర్వత్రా విజృంభించేస్తోంది. దేశవ్యాప్తంగా ప్రజారోగ్యానికే సవాల్ విసురుతోంది. మొత్తం 256 పట్టణాల్లో 150 పట్టణాల్లోని గాలిలో నుసి పదార్థం (పీఎం 2.5) జాతీయ పరిమితికి మించిపోవటం ఆందోళనకరం. చాలా పట్టణాల్లో హానికారక గాలిని పీల్చటం తప్ప గత్యంతరం లేని పరిస్థితి నెలకొంది. ఇది చిన్నా పెద్దా తేడా లేకుండా అందరినీ ఇబ్బంది పెడుతోంది. పసి పిల్లలు, చిన్నారులనైతే మరింత గట్టిగానూ 'కాటు' వేస్తోంది. అభం శుభం తెలియని పసికందులు. ఏ పాపమూ తెలియని అమాయకులు. అయినా వాయు కాలుష్య కోరలకు బలవుతున్నారు. పుట్టిన తర్వాత కాదు, తల్లికడుపులో ఉన్నప్పటి నుంచే! అవును.. వాయు కాలుష్య దుష్ప్రభావం పుట్టకముందు.. తల్లి కడుపులో ఉన్నప్పటి నుంచే పడుతుండటం గమనార్హం. కలుషిత గాలిలోని నుసి పదార్థం, నైట్రిక్ ఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, ఓజోన్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి విషతుల్యాలు, హాని కారకాలెన్నో తల్లి మాయ ద్వారా గర్భస్థ శిశువుకూ చేరతాయి. ఆక్సిజన్, పోషకాల కోసం పూర్తిగా తల్లి రక్తం మీదే ఆధారపడిన కడుపులోని బిడ్డకివి తీవ్ర అనర్థాలు తెచ్చిపెడతాయి. నెలలు నిండక ముందే కాన్పు అవటంలో సుమారు 30% వరకూ వాయు కాలుష్యం దోహదం చేస్తున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. బిడ్డ చనిపోయి పుట్టే ప్రమాదమూ ఉంటోంది. గాలి కాలుష్య కారకాలు తల్లి, బిడ్డ ఇద్దరిలో వాపుప్రక్రియ (ఇన్‌ఫ్లమేషన్)ను ప్రేరేపిస్తాయి. తల్లి దీనికి ప్రతిస్పందించే క్రమంలో మాయకూ విఘాతం కలుగుతుంది. విశృంఖల కణాలు (ఫ్రీ రాడికల్స్), వీటిని అరికట్టే యాంటీఆక్సిడెంట్స్ మధ్య సమతుల్యతా లోపిస్తుంది. బిడ్డకు ఆక్సిజన్‌తో కూడిన రక్తం అందటం తగ్గటం వల్ల ఊపిరితిత్తులు, మెదడు వంటి కీలక అవయవాల ఎదుగుదల కుంటుపడుతుంది. దీంతో పుట్టుకతోనే శ్వాస సమస్యలు తలెత్తే ముప్పు పెరుగుతుంది. పిల్లలు తక్కువ బరువుతోనూ పుట్టొచ్చు. ఇలాంటివారు ఎక్కువరోజులు ఆసుపత్రిలో ఉండాల్సి వస్తుంది. తక్కువ బరువుతో పుట్టేవారికి మున్ముందు అలర్జీలు, ఆస్థమా వంటి వాటితో పాటు వయసుకు తగిన ఎదుగుదల ప్రక్రియ కూడా కుంటుపడుతుంది. కొందరికి ప్రవర్తనా పరమైన సమస్యలూ తలెత్తొచ్చు. విషయ గ్రహణ సామర్థ్యమూ దెబ్బతినొచ్చు.

### పిల్లలకే ఎక్కువ ప్రమాదం

పిల్లల ఊపిరితిత్తులు చిన్నగా, ఇంకా వృద్ధి చెందుతూ ఉంటాయి. పైగా పెద్దవారి కన్నా దాదాపు రెట్టింపు వేగంతో శ్వాస తీసుకుంటుంటారు. నవజాత శిశువులైతే నిమిషానికి 55 నుంచి 60 సార్లు శ్వాస తీసుకుంటారు. అందువల్ల కలుషిత గాలి పిల్లల ఊపిరితిత్తుల మీద మరింత ఎక్కువ దుష్ప్రభావం చూపుతుంది. పిల్లల శ్వాసనాళాల లోపలి మార్గం సన్నగానూ ఉంటుంది. దీంతో కాలుష్య కారకాలు వీటిని ఇంకా ఎక్కువగా చికాకు పరుస్తాయి కూడా.

### శ్వాసకోశ సమస్యల ఉద్ధృతి

ఐదేళ్ల లోపు పిల్లల మరణాలకు ఒకప్పుడు వాంతులు, విరేచనాలు ప్రధాన కారణాలు. స్వచ్ఛమైన తాగునీరు, ఓఆర్ఎస్ వంటివి అందుబాటులోకి రావటంతో ఇవి తగ్గాయి. కానీ వాయు కాలుష్యం పుణ్యమాని ఇప్పుడు శ్వాసకోశ సమస్యలు పిల్లల మరణాలకు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. శ్వాసనాళాలు సన్నగా ఉండటం, ఊపిరితిత్తుల సామర్థ్యం తక్కువగా ఉండటం వల్ల శిశువులు, పిల్లల్లో శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల లక్షణాలు తీవ్రంగా ఉంటాయి కూడా. ఐదేళ్ల లోపు పిల్లల్లో సాధారణ జలుబు, న్యుమోనియా, వైరల్ ఇన్‌ఫెక్షన్ల అనంతరం తలెత్తే పిల్లికూతలు, ఆస్థమా వంటివి తరచూ కనిపిస్తుంటాయి. గాలిలో కాలుష్య కారకాలు పెరిగినప్పుడు ఇవి ఇంకాస్త తీవ్రమవుతుండటమూ గమనిస్తున్నాం. శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల మూలంగా పిల్లలు నిద్రపోకపోవటం, బడికి సరిగా వెళ్లకపోవటం, తరచూ ఆసుపత్రికి వెళ్లాల్సి రావటం వంటి ఇబ్బందులకూ గురవుతుంటారు. వాయు కాలుష్యం పెరిగినప్పుడల్లా అత్యవసరంగా చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చే పిల్లల సంఖ్యా పెరుగుతుండటం గమనార్హం. చిన్నప్పుడు తరచూ శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల బారినపడుతుంటే మున్ముందు ఆస్థమా వంటి జబ్బుల ముప్పు పెరిగే ప్రమాదముంది.

### న్యుమోనియా తీవ్రంగా

పిల్లల్లో శ్వాసకోశ సమస్యల్లో ఎక్కువగా చూసేది న్యుమోనియానే. ఎందుకంటే అప్పుడప్పుడే రోగనిరోధక వ్యవస్థ పరిపక్వం చెందుతున్న వీరికి బ్యాక్టీరియా, వైరస్‌లు దాడి చేసే అవకాశం ఎక్కువ. తల్లిపాలు తాగనివారు, టీకాలు తీసుకోనివారు, తక్కువ బరువుతో పుట్టినవారిలో ఇది మరింత తీవ్రంగానూ ఉంటుంది. ఇప్పుడు వాయు కాలుష్యమూ దీనికి ఆజ్యం పోస్తోంది. న్యుమోనియాలో తీవ్రమైన జ్వరం, డొక్కలు ఎగరేయటం, మూల్గటం, శ్వాస వేగంగా తీసుకోవటం వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. సమస్య తీవ్రతను బట్టి చికిత్స అవసరం. రక్తంలో ఆక్సిజన్ శాతం 92 కన్నా తగ్గితే తీవ్ర సమస్యగా పరిగణించాల్సిందే. నిర్లక్ష్యం అసలే వద్దు. చికిత్స ఆలస్యమైతే బిడ్డ ప్రాణాలకే ప్రమాదం ముంచుకురావొచ్చు.

### బ్రాంకియోలైటిస్ న్యుమోనియా కాదు

కొన్నిసార్లు బ్రాంకియోలైటిస్‌ను న్యుమోనియాగానూ పొరపడుతుంటారు. ఇవి రెండూ వేర్వేరు సమస్యలు. బ్రాంకియోలైటిస్ అనేది ఊపిరితిత్తుల్లో ఆక్సిజన్, కార్బన్ డయాక్సైడ్‌ను మార్పిడి చేసే గాలిగదులకు, సూక్ష్మ శ్వాసనాళాలకు మధ్య భాగంలో (బ్రాంకియోల్) తలెత్తుతుంది. దీనికి ప్రధాన కారణం రెస్పిరేటరీ సిన్సిషియల్ వైరస్ (ఆర్ఎస్‌వీ). ముందు జలుబుగా మొదలై కొద్దిరోజుల తర్వాత శ్వాస తీసుకోవటం కష్టమవుతుంది. ఇది రెండేళ్ల లోపు పిల్లల్లోనే కనిపిస్తుంది. చాలావరకూ తేలికగానే తగ్గుతుంది. తీవ్రమైతే ఆసుపత్రిలో చేర్చి చికిత్స చేయాల్సి వస్తుంది.

### బాల ఆస్థమాను పట్టుకోవటం కష్టమే

పిల్లలకు ఆస్థమా ఏంటని అనుకోవద్దు. నిజానికి చిన్నారుల్లో దీన్ని పోల్చుకోవటం కష్టమే. ఇది వయసును బట్టి రకరకాలుగా కనిపిస్తుంటుంది. దీని ప్రధాన లక్షణాలు ఛాతీ బిగపట్టినట్టు అనిపించటం, దగ్గు, ఆయాసం, పిల్లికూతలు. ఉదయం లేదా రాత్రివేళల్లో పిల్లికూతలు ఎక్కువ. అయితే జలుబు, అలర్జీ కారకాలు (దుమ్ము, పుప్పొడి), వైరల్ ఇన్‌ఫెక్షన్ల మధ్యలోనూ పిల్లికూతలు రావొచ్చు. దీన్నే మల్టీ ట్రిగ్గర్ వీజ్ అంటారు. వీరికి మున్ముందు ఆస్థమా వచ్చే అవకాశముంది. కొందరికి అప్పుడప్పుడూ పిల్లికూతలు రావొచ్చు (ఎపిసోడిక్ వీజ్). దీనికి చాలావరకూ వైరల్ ఇన్‌ఫెక్షనే కారణం. ఇన్‌ఫెక్షన్ ఉన్నప్పుడే పిల్లికూతలు వస్తాయి. కొందరికి ఆటలాడటం, శారీరక శ్రమ ఎక్కువగా చేసిన తర్వాత కూడా ఆస్థమా లక్షణాలు కనిపించొచ్చు. అందువల్ల పిల్లల్లో ఆస్థమాను నిర్ధారించటం అంత తేలిక కాదు. పిల్లికూతల వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి.

ఆస్థమా నిర్ధారణ అయ్యి, దీర్ఘకాలం చికిత్స అవసరమైన పిల్లలకు ఇన్‌హేలర్ ద్వారా పీల్చుకునే కార్టికోస్టిరాయిడ్ (ఐసీఎస్).. శ్వాసనాళాలను విప్పార్చే (బ్రాంకోడైలేటర్) మందులు విధిగా వాడుకోవాలి. ఇన్‌హేలర్ రూపంలోనైతే చాలా చాలా తక్కువ మోతాదు మందే సరిపోతుంది. ఇది నేరుగా ఊపిరితిత్తుల మీదే పనిచేసి, తక్షణం ఉపశమనం కలగజేస్తుంది. దుష్ప్రభావాలు పెద్దగా ఉండవు. కాబట్టి ఇన్‌హేలర్ల మీద అపోహలు వద్దు. స్టిరాయిడ్ మందులు చేటు చేస్తాయని, అలవాటు అవుతాయని భయపడొద్దు. ఆస్థమా దాడి చేసినప్పుడు తక్షణం ఉపశమనం కలిగించే రిలీవర్లే కాదు, సమస్య అదుపులో ఉండటానికి తోడ్పడే కంట్రోలర్ మందులనూ విధిగా వాడుకోవాలి.



చీరలో దేవదూతల సొగసు

# అవతార్ 3 తెలుగు డైలాగ్స్.. ఈసారి కూడా అతనేనా?




ప్రపంచ సినీ చరిత్రలో అద్భుతాలు సృష్టించిన అవతార్ సిరీస్ నుంచి ఇప్పుడు మూడో భాగం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. జేమ్స్ కామెరూన్ సృష్టించిన ఈ విజువల్ వండర్ కోసం ఇండియాలోని సినిమా ప్రేమికులు కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల్లో హాలీవుడ్ సినిమాలకు మంచి మార్కెట్ ఉంది. అందుకే ఇక్కడ రీజినల్ భాషల్లో ఈ సినిమాను చాలా ప్రతిష్టాత్మకంగా విడుదల చేస్తున్నారు.అయితే ఇప్పుడు సినిమా రిలీజ్ కు సిద్ధంగా ఉన్న సమయంలో తెలుగు వెర్షన్ గురించి ఒక ఆసక్తికరమైన చర్చ ఫిలిం సర్కిల్స్ లో నడుస్తోంది. అదే ఈ సినిమాకు తెలుగు మాటలు ఎవరు రాశారు అనేది. సాధారణంగా ఒక పరభాషా సినిమా మన దగ్గర విజయం సాధించాలంటే అందులో డబ్బింగ్ క్వాలిటీ చాలా ముఖ్యం. అందులోనూ అవతార్ లాంటి సినిమా అన్నప్పుడు మాటలు ప్రేక్షకుడి గుండెకు హత్తుకునేలా ఉండాలి.గతంలో వచ్చిన అవతార్ 2 సినిమాకు టాలీవుడ్ ప్రముఖ నటుడు, దర్శకుడు శ్రీనివాస్ అవసరాల తెలుగు డైలాగ్స్ అందించారు. ఆయన కేవలం అనువాదం లాగా కాకుండా, మన తెలుగు నేటివిటీకి, ఆ భావోద్వేగాలకు తగ్గట్టుగా మాటలు రాశారు. అందుకే ఆ సినిమా తెలుగులో కూడా పెద్ద హిట్ అయ్యింది. ఆ మాటల వల్ల సినిమాలోని ఎమోషన్స్ మన ఆడియెన్స్ కు బాగా కనెక్ట్ అయ్యాయి.అయితే ఇప్పుడు అవతార్ 3 విషయానికి వచ్చేసరికి.. ఈ సినిమాకు కూడా శ్రీనివాస్ అవసరాలనే పని చేశారా లేక వేరే ఎవరితోనైనా రాయించారా అనే విషయంపై క్లారిటీ లేదు. సాధారణంగా హాలీవుడ్ సినిమాలకు డబ్బింగ్ చెప్పే రచయితల పేర్లను నిర్మాణ సంస్థలు పెద్దగా హైలైట్ చేయవు. పోస్టర్ల మీద కూడా వారి పేర్లు కనిపించవు. ప్రస్తుతం ఇండస్ట్రీలో వినిపిస్తున్న టాక్ ప్రకారం ఈసారి కూడా శ్రీనివాస్ అవసరాలనే మాటలు రాసి ఉండవచ్చని అంటున్నారు.

ఎందుకంటే రెండో భాగానికి ఆయన పనితనం బాగా కుదిరింది కాబట్టి, మేకర్స్ ఆయన్నే కంటిన్యూ చేసి ఉంటారని ఒక అంచనా. మరోవైపు శ్రీనివాస్ అవసరాల ప్రస్తుతం తన సొంత సినిమాలతో,

నటనతో కాస్త బిజీగా ఉన్నారు. ఒకవేళ డేట్స్ కుదరక ఆయన తప్పుకుంటే, రెగ్యులర్ గా డబ్బింగ్ సినిమాలకు రాసే రచయితలతో పని కానిచ్చేసి ఉండే అవకాశం కూడా లేకపోలేదు.అవతార్ 2 రిలీజ్ సమయంలో శ్రీనివాస్ స్వయంగా మీడియా ముందుకు వచ్చి ఇంటర్వ్యూలు ఇచ్చారు. తన అనుభవాలను పంచుకున్నారు. మరి ఈసారి ఆయన బయటకు వస్తారా లేదా అనేది చూడాలి. ఏది ఏమైనా అవతార్ లాంటి భారీ విజువల్ వండర్ కు మాటల సాయం కూడా తోడైతేనే ఆ కిక్ ఉంటుంది. మరి ఆ మ్యాజిక్ ఈసారి ఎవరు చేశారో తెలియాలంటే కొద్ది రోజులు ఆగాల్సిందే.



ఈ లక్ష్మీ రాయ్ ఫోటోలు ఫ్యాషన్ ఎక్సలెన్స్‌తో నిండి ఉన్నాయి

# రవితేజ హీరోయిన్స్.. ఇది అబ్జర్వ్ చేశారా?

టాలీవుడ్ సీనియర్ హీరో, మాస్ మహారాజా రవితేజ గురించి అందరికీ తెలిసిందే. హిట్టు ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేస్తుంటారు. ఎప్పుడూ బిజీగానే గడుపుతుంటారు. ఒక సినిమా సెట్స్ పై ఉండగానే మరో మూవీ స్టార్ట్ చేస్తుంటారు. ఆ షూటింగ్ జరుగుతున్న టైమ్ లో కొత్త చిత్రాలకు చర్చలు జరుపుతుంటారు. కొంతకాలంగా ఇదే ధోరణిలో ముందుకువెళ్తున్నారు.అయితే రవితేజ.. సరైన హిట్ కోసం ఎప్పటి నుంచో వెయిట్ చేస్తున్నారు. వరుస సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నా.. విజయం అందుకోలేకపోతున్నారు. రీసెంట్ గా మాస్ జాతర మూవీతో థియేటర్స్ లోకి వచ్చారు. కానీ ఆ సినిమా బ్రేక్ ఈవెన్ టార్గెట్ కూడా కంప్లీట్ చేసుకోలేక చతికిలపడింది. ఇప్పుడు భర్త మహాశయులకు విజ్ఞప్తి చిత్రాన్ని సంక్రాంతికి రెడీ చేస్తున్నారు.కిషోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా.. జనవరి 14వ తేదీన రిలీజ్ అవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆ సినిమా షూటింగ్ ను పూర్తి చేసిన రవితేజ.. తన నెక్స్ట్ ప్రాజెక్ట్ ను పట్టాలెక్కించే పనిలో ఉన్నారు. శివ నిర్వాణ దర్శకత్వంలో మూవీకి ఇప్పటికే సైన్ చేయగా.. త్వరలోనే షూటింగ్ మొదలు కానుందని వినికిడి. అందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయట.అదంతా పక్కన పెడితే.. ఇప్పుడు రవితేజ చిత్రాలకు సంబంధించి ఓ వార్త వైరల్ గా మారింది. అదేంటంటే.. రవితేజ సినిమాల్లో కొంతకాలంగా స్టార్ హీరోయిన్స్ మిస్ అవుతున్నారు! నమ్మడానికి కాస్త వింతగా ఉన్నా.. అందుకు కారణాలు కూడా ఉన్నా.. మాస్ మహారాజా నటించిన ఇటీవల చిత్రాల్లో నిజంగా ఒక్క స్టార్ హీరోయిన్ లేకపోవడం గమనార్హం.

భర్త మహాశయులకు విజ్ఞప్తి సినిమాలో ఆషిక రంగనాథ్ తో పాటు డింపుల్ హయతి హీరోయిన్లుగా కనిపించనున్నారు. వాళ్ళిద్దరూ స్టార్ బ్యూటీస్ కాదు. ఆషికకు హిట్స్ లేకపోగా.. డింపుల్ కు ఏకంగా సినిమాలే లేవు. ఇప్పుడు శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో ప్రియాంక భవాని శంకర్ ఫిమేల్ లీడ్ రోల్ పోషించనుంది. ఆమె క్రేజ్ కూడా అంతంత మాత్రమే.ఏదేమైనా రవితేజ ఐదారు ఏళ్లుగా ఒక్క స్టార్ హీరోయిన్ తో వర్క్ చేయలేదు. ఆయన సినిమాల్లో చేసిన తర్వాత శ్రీలీల, మీనాక్షి చౌదరి సహా పలువురు స్టార్ హోదా దక్కించుకున్నారు.

రవితేజతో నటించినప్పుడు వారంతా నార్మల్ హీరోయిన్లే అని చెప్పాలి. అయితే బడ్జెట్ ల కారణంగానే హీరోయిన్ల విషయంలో మేకర్స్ రాజీ పడవలసి వస్తుందట. స్టార్ హీరోయిన్ ను తీసుకునే స్కోప్ ఉన్నా.. బడ్జెట్ వల్ల తప్పడం లేదని సమాచారం. ఏదేమైనా రవితేజ హిట్ కొడితే చాలు.. లెక్క లు మారుతాయి!!